



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 19 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ బుధవారం 25 సెప్టెంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-


## అధికారమిస్తే సంప్రదాయాలు
# నాశనం !

**జగన్‌పై చంద్రబాబు సంచలన ట్వీట్**

**మరోవైపు..**

**రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత దీక్ష కూడా తీసుకున్నారు**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

తిరుమల లడ్డూ తయారీలో జంతవుల కొవ్వు వినియోగించారని వెలుగుచూసిన ఉదంతం దేశ వ్యాప్తంగా సంచలనమైంది. దేశం లోనే కాకుండా ఇదర దేశాల్లో ఉన్న భక్తులంతా ఒకింత ఆవేద నకు గురయ్యారు. ఇందుకు గత వైసీపీ ప్రభుత్వమే కారణమంటూ ప్రభుత్వం పెద్దలు ఆరోపిస్తుం డగా.. వైసీపీ కూడా దానిపై ఎదురుదాడికి దిగింది. అప్పటి నుంచి వైసీపీ నేతలు, కూటమి నేతల మధ్య మాటలు కొనసాగు తూనే ఉన్నాయి. మరోవైపు.. రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత

మిగతా 2లో..

## అమ్మవారి సేవలో
# జనసేనాని



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :**

తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం ఇప్పుడు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశం అవుతున్న సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై ప్రభుత్వం సీరియస్ గా ఉంది. మరోపక్క ఈ ఘటన నేపథ్యంలో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. ఇందులో భాగంగా నేడు ఆయన విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న అమ్మవారి ఆలయంలో శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. అవును... ప్రాయశ్చిత్త దీక్షలో భాగంగా పవన్ కల్యాణ్ విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గ ఆలయంలో మెట్లను శుభ్రం చేశారు. ఈ సమయంలో ముందుగా ఆయనకు అధికారులు

మిగతా 2లో..

# లిక్కర్ కిక్కుకు రెఢీ!

**బంగాళఖాతంలోకి బూమ్ బూమ్, ప్రెస్టేజ్ మెడల్**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో లిక్కర్ కిక్ ఎక్కించుకోవడాకి మందుబాబులకు రోజులు దగ్గరకు వచ్చేశాయి. గత వైసీపీ ప్రభుత్వంలో అమల్లోకి తీసుకువచ్చిన నూతన మద్యం విధానానికి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం చెక్ పెట్టింది. ఆంధ్రప్రదేశ్ లో కొత్త మద్యం విధానం అమల్లోకి

మిగతా 2లో..

# థాక్రే టీం పట్టు సాధిస్తుందా..?



**ముంబై :** భారతదేశ రాజకీయ ముఖచిత్రంలో మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లాలోని షెవ్‌గావ్-పథర్డి నియోజకవర్గం 2024 ఎన్ని కలకు ముందు చెప్పుకోదగ్గ మార్పును చూస్తోంది. ఉద్ధవ్ థాక్రే నాయకత్వంలో యూబీటీ శివసే నకు మంచి మద్దతు లభి స్తోంది. అగాఢీ కూటమి నుంచి చాలా మంది నేతలు థాక్రే వైపు వస్తుండటంతో థాక్రే శివసేన పార్టీ క్రమంగా బలపడుతోంది. గతంలో అఘాడీ కూటమికి చెందిన ఎమ్మెల్యే మోనికా రాజ్లే ప్రాతినిథ్యం వహించిన ఈ నియోజకవర్గం రానున్న ఎన్నికల్లో హెూరాహెూరీ పోటీకి

మిగతా 2లో..

# ఏపీలో నామినేటెడ్ పోస్టుల భర్తీ



**సామాన్య కార్యకర్తలకు పెద్దపీట!**

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత అందరి దృష్టి నామినేటెడ్ పోస్టుల భర్తీపై నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగ రాష్ట్ర ప్రభుత్వం పలు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసింది. ఈ విషయంలో సామాన్య కార్యకర్తలకు పెద్ద పీట వేశారనే కామెంట్లు

మిగతా 2లో..

# జార్ఖండ్‌లో బీజేపీ ఈసారైనా గెలిచేనా..?



**జార్ఖండ్ :** జార్ఖండ్ రాష్ట్రంలో పాగా వేసేందుకు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) దృష్టి సారించింది. గత ఎన్నికల్లో తృటిలో చేజారిన విజయాన్ని ఈసారి ఎలాగైనా చేజిక్కించుకోవాలని విశ్వప్రయత్నాలు చేసింది. అట్టడుగు స్థాయిలో ఉన్న పార్టీ కార్యకర్తలతో సన్నిహిత బంధాన్ని ఏర్పరచుకోవడానికి రూపొందించిన 'రైషుమారి' చొరవ సరైన మార్గంగా ఆ పార్టీ ఎంచుకుంది. పంచాయతీ స్థాయిలో వేలాది మంది కార్యకర్తలతో విస్తృత సమావేశాలు నిర్వహిస్తోంది. బీజేపీ తన అట్టడుగు సంబంధాలను బలోపేతం చేయడమే

మిగతా 2లో..

## సంక్షేమ పథకాలు చిత్తశుద్ధితో
# అమలు చేస్తాం

**ప్రతీ లబ్ధిదారునికి అందేలా చర్యలు తీసుకుంటాం**

**రానున్న రోజుల్లో మరిన్ని పథకాలు అందిస్తాం**

**రంప ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, విజయ భాస్కర్**





**ఎటపాక, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రజా సంక్షేమ పథకాలు చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని, ప్రతీ లబ్ధిదారునికి పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, విజయ భాస్కర్ పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, వాటి ప్రయోజనాలను ప్రజలకు అందించి ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు. ఎటపాక మండలంలోని నెల్లిపాక, పురుషోత్తపట్నం గ్రామాల్లోని స్థానిక నాయకులు , అధికారులతో కలిసి మంగళవారం ఏర్పాటు చేసిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుని వరకు చేరుకునే విధంగా చిత్తశుద్ధితో పథకాలు అమలు చేస్తుందన్నారు. అందుకు నిదర్శనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్

మిగతా 2లో..



## ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి
# బిగ్ షాక్!

**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఓటుకు నోటు అంశం తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికి ఓటు వేయాలని నామినేటెడ్ ఎమ్మెల్సీ స్టీఫెన్ సన్‌కు అప్పటి టీడీపీ నేత రేవంత్ రెడ్డి డబ్బులు ఎర చూపారని ఆరోపణలు వచ్చాయి. దానిపై వీడియోలు పెద్ద ఎత్తున వైరల్ అయ్యాయి. దాంతో ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఏసీబీ అధికారులు కేసు నమోదు చేయడంతోపాటు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేశారు. అనంతరం జైలుకు తరలించగా.. బెయిల్‌పై తిరిగి వచ్చారు. అయితే.. ఏసీబీ అధికారులు అరెస్ట్ చేసే క్రమంలో రేవంత్ వద్ద రూ. 50 లక్షలతో కూడిన బ్యాగు ఉంది. అంత పెద్ద మొత్తంలో నగదు పట్టుబడడంతో వెంటనే ఏసీబీ అధికారులు ఈడీకి రెఫర్ చేశారు. ఆ తదుపరి ఈడీ అధికారులు కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి ఓటుకు నోటు కేసులో ఏసీబీతోపాటు ఈడీ కూడా విచారణ నడిపిస్తున్నాయి. ఈ కేసులో మరో నిందితుడు అయిన జెరూసలెం మత్తయ్య ఒక్కరే ఇటు ఏసీబీ, అటు ఈడీ కేసులో

మిగతా 2లో..

## ఆదిత్యలో ఘనంగా
# ఎన్.ఎస్.ఎస్ దినోత్సవం



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:

ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో సెమినార్ హాలులో 56వ ఎన్.ఎస్.ఎస్ డే ఘనంగా ఎన్. ఎస్. ఎస్. ప్రార్థన గీతం ఉటేసమాజ్ కేలియే..ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల వాలంటీర్ల గానంతో ప్రారంభ మైంది. ముందుగా డాక్టర్ జి వి ఎస్ నాగేశ్వరరావు వేదికపైకి ఆహుతులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి అధ్యక్షత వహించగా,శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా కళాశాల ఎన్.ఎస్.ఎస్.పి. ఓ ఎస్. కాస్మా ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించి సత్కరించారు. అనేక కార్యక్రమాలలో ముందుంటున్న ఆదిత్య డిగ్రీ కళాశాల

మిగతా 2లో..

## టిటిడిలో అన్యమతస్తుల ఉద్యోగులను వేరే
# శాఖలకు బదిలీలు చెయ్యాలి

**టీటీడి అపవిత్రం చేసిన గత ప్రభుత్వ పాలకులు,అధికారులపై న్యాయపరమైన శిక్షలు అమలు చెయ్యాలి**

**పవన్ చేపట్టిన ప్రాయచ్చిత్త దీక్షకు మద్దతుగా కంకణ దీక్ష**



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం కొంతమూరు గ్రామంలో చింతచెట్టు సెంటర్ వద్ద షణ్ముఖపీఠం స్కందస్వామి ఆధ్వర్యంలో తెలుగుదేశం,జనసేన, బీజేపీ హిందువులు సంయుక్తంగా తిరుమల స్వామివారి లడ్డూ తయారీ లో జంతువుల నుంచి వచ్చే కొవ్వును, చేప నూనె వంటి చెడు పదార్థాలను లడ్డు తయారీలో ఉపయోగించి తిరుమలను అపవిత్రం చేసిన గత ప్రభుత్వ పాలకులు

మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## అధికారమిస్తే సంప్రదాయాలు

దీక్ష కూడా తీసుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ పెద్ద ఎత్తున మద్దతుగా నిలిచారు. ఆలయాల్లో శుద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇప్పటికే జగన్‌పై ఈ అంశంపై చంద్రబాబు నాయుడు చాలా సీరియస్‌గా ఉన్నారు. తిరుమల పవిత్రతను దెబ్బతీశారని, భక్తుల మనోభావాలను దెబ్బతీశారని సీరియస్ అయ్యారు. తాజాగా ఆయన చేసిన '%శ%' వేదికగా వైసీపీ అధినేత జగన్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ పోస్ట్ ఇప్పుడు వైరల్ అయింది. జగన్ ముందు ఆయన పెద్ద డిమాండ్ పెట్టారు. వేంకటేశ్వర స్వామి అంటే నమ్మకం ఉంటే.. అన్యమతస్తుల సంప్రదాయం ప్రకారం తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వాలని, కానీ సీఎం హోదాలో జగన్ మిస్ యూజ్ చేశారని పేర్కొన్నారు. జగన్ డిక్లరేషన్ ఇవ్వకుండానే తిరుమలకు వెళ్లారని తెలిపారు. సంప్రదాయాన్ని గౌరవించకపోతే తిరుమలకు ఎందుకు వెళ్లాలి అని నిలదీశారు. ప్రజలు అధికారం కట్టబెట్టినందుకు ఇలా సంప్రదాయాలను బ్రేక్ చేయడమా అని ప్రశ్నించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా కూడా సీఎం హోదాలో జగన్ పట్టువస్త్రాలు సమర్పించిన సమయంలోనూ ఆయన డిక్లరేషన్ ఇవ్వలేదని గుర్తుచేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన పలు ఘటనలూ ఆయన ప్రస్తావించారు. తిరుమలలో లడ్డూ పోటులో అగ్ని ప్రమాదం జరిగితే.. ఇప్పుడు ఏమైందంటూ వైసీపీ నేతలు అన్నారని తెలిపారు. అలాగే.. రథం కాలిపోతే తేనెటీగలు వచ్చి రథాన్ని కాల్చేశాయని ప్రజలను తప్పుదోవ పట్టించారని అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వం హయాంలో ఇలా చాలా ఘటనలపై నిర్లక్ష్యంగా వ్యవహరించి హిందువుల మనోభావాలను దెబ్బతీశారని పేర్కొన్నారు. హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా జగన్ సైలెంటుగా ఉండిపోయారని, భక్తుల మనోభావాలను దెబ్బతీశారని పేర్కొన్నారు. జగన్ ఇప్పటికీ తిరుమల శ్రీవారిని దర్శించుకోవచ్చని, కానీ ఆయనకు వేంకటేశ్వర స్వామిపై నమ్మకం ఉన్నదా లేదా అనేది కూడా ముఖ్యమని పేర్కొన్నారు. ఇటు తిరుమల లడ్డూ ఉదంతంపై తెలుగు రాష్ట్రాల్లో ఇంకా నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆలయాన్ని శుద్ధి చేశారు. మరోవైపు.. లడ్డూ ప్రసాదం కల్తీని నిరసిస్తూ ఏపీ, తెలంగాణ సాధు పరిషత్ ఆధ్వర్యంలో స్వామిజీలు తిరుమలలో ఆందోళను దిగారు. తితిదే పరిపాలన భవనం ఎదుట నిరసనకు దిగారు. 'సేవ్ తిరుమల.. సేవ్ తితిదే' అంటూ నినాదాలు చేశారు. ఆలయాల్లో అన్యమతస్తులను ఉద్యోగులుగా నియమించవద్దని డిమాండ్ చేశారు. గత పాలకమండలి చైర్మన్లు వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, అప్పటి ఈవోలు జవహర్ రెడ్డి, ధర్మారెడ్డి తదితరులపై చర్యలు తీసుకోవాలని ఈ ధర్నా చేపట్టారు.

## అమ్మవారి సేవలో జనసేనాని

స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మెట్లను శుభ్రం చేసిన పవన్ కల్యాణ్.. అనంతరం ఆ మెట్లకు పసుపు రాసి కుంకుమ బొట్లు పెట్టారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పవన్ కల్యాణ్.. దుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు బాలశౌరి, కేశినేని చిన్ని, ఎమ్మెల్సీ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రాయశ్చిత్త దీక్షను అక్టోబరు 2న ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం విరమించనున్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రెస్ నోట్ లో పలు కీలక విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా గత పాలకులతో పాటు టీటీడీ బోర్డు వ్యవహారాన్ని పవన్ తప్పుబట్టారు. ఇందులో భాగంగా... దుర్గగుడిలో వెండి సింహాలు మాయమైతే.. ఆ వ్యవహారంపై అవహేళనగా మాట్లాడారని.. ఆ మాటలు బాధ కలిగించాయని తెలిపారు! ఈ దేశంలో సెక్యులరిజం అనేది టూవేగా ఉండాలి. సెక్యులరిజం కేవలం వన్ వే మాత్రం కాదని.. ఇతర మతాల ఆచారలకు, సంప్రదాయాలకు విఘాతం కలిగితే ఎలా స్పందిస్తున్నారో, హిందువుల మనోభవాలకు, ఆచారాలకు విఘాతం కలిగినా కూడా స్పందించాలని తెలిపారు. జగన్ నియమించిన టీటీడీ బోర్డులో తప్పు జరిగిందని.. ల్యాబ్ రిపోర్ట్ లతో సహా విషయం బయటకు వచ్చినా దబాయింపు చేయడం వైసీపీకి అలవాటుగా మారిందని.. తప్పు జరిగినా కూడా ఇష్టానుసారం మాట్లాడటం మంచిది కాదని.. ఇలాంటి సమయాల్లో ప్రాయశ్చిత్తం లేదా మౌనం మేలని సూచించారు. లడ్డు అపవిత్రం అయ్యిందని తాము మాట్లాడితే.. హైకోర్టు ఏజీపీగా పనిచేసిన పొన్నవోలు సుధాకర్ రెడ్డి మాత్రం.. పందికొవ్వు చాలా ఎక్కువ ధర ఉంటుందని, దాన్ని సాధారణ నెయ్యిలో ఎలా కలుపుతారని చాలా అవహేళనగా మాట్లడుతున్నారని.. ఆయన కూడా హిందువే అని.. అయినప్పటికీ భక్తుల మనోభావాలు మరింత దెబ్బ తినేలా ఈ మాటలు ఉన్నాయని అన్నారు. ఇక ఇటీవల ప్రకాశ్ రాజ్ ట్వీట్ చేసిన విషయాన్ని ప్రస్థావిస్తూ... తనకు ప్రకాశ్ రాజ్ మంచి మిత్రుడు అని, ఆయనపై ఎనలేని గౌరవం ఉందని, అయితే సనాతన ధర్మానికి భంగం కలిగినప్పుడు ఆ ధర్మాని ఆచరించే వాళ్లు మాట్లాడటం కూడా తప్పే అన్నట్లు చెబితే ఎలా అని ప్రశ్నించారు. ఇదే సమయంలో... సినిమా ఇండస్ట్రీలో కూడా సనాతన ధర్మంపై ఇష్టానుసారంగా జోకులు వేస్తున్నారని.. ఇది సరైంది కాదని అన్నారు! ఇక తాజాగా కరుణాకర్ రెడ్డి పెద్ద యాక్టింగ్ చేశారని.. విచారణకు రమ్మంటే వైవీ సుబ్బారెడ్డి ఫైల్స్ అడుగుతున్నారని తెలిపారు. ఇంత పెద్ద అపచారం జరిగితే అప్పటి ఈవో ధర్మారెడ్డి గాయబ్ అయ్యారని.. ఆయన కొడుకు చనిపోతే కనీసం 11 రోజులు కూడా ఆలయంలోకి వెళ్లకుండా ఉండలేకపోయారని విమర్శించారు. ఈ సందర్భంగా హిందువులంతా బయటకు రావాలని పవన్ పిలుపు నిచ్చారు!

## లిక్కర్ కిక్కుకు రెడీ!

రానుంది. కొత్త మద్యం షాపుల కోసం నోటిఫికేషన్ విడుదల చేయడానికి ఆంధ్ర ప్రదేశ్ ఎక్సైజ్ శాఖ సిద్ధమవుతోంది. గత వైసీపీ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ లో మద్యం దుకాణాలను జగన్ ప్రభుత్వమే నడిపింది. ఆంధ్రప్రదేశ్ లో మద్యం దుకాణాలు ప్రభుత్వం మాత్రమే నిర్వహించడానికి అప్పటి జగన్ ప్రభుత్వం ఓ ప్రత్యేక చట్టం చేసింది. ఆ చట్టాన్ని సవరించి ఆర్డినెన్స్ తెచ్చేందుకు చంద్రబాబు నాయుడు క్యాబినెట్ ఇటీవల ఆమోదం తెలిపింది. ఆర్డినెన్స్ సవరించి కొత్త మద్యం విధానం అమలు చెయ్యడానికి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఆ సవరణ బిల్లును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ వద్దకు పంపింది. ఒకటి రెండు రోజుల్లో గవర్నర్ ఆ బిల్లుకు ఆమోదం తెలిపే అవకాశం ఉందని, తరువాత నోటిఫికేషన్ విడుదల చేస్తామని కూటమి ప్రభుత్వంలోని పెద్దలు, ఎక్సైజ్ శాఖ అధికారులు అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ లో నూతన మద్యం విధానంలో 3,736 మద్యం షాపులకు అనుమతి ఇవ్వాలని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో 10 శాతం మద్యం షాపులు కల్లు గీత కార్మికులకు కేటాయించనున్నారు. ఏపి జిల్లాలలో కల్లుగీత కార్మికులకు మద్యం షాపులు కేటాయించాలనే విషయంపై ఎక్సైజ్ శాఖ కసరత్తులు చేస్తోంది. ఇదే సమయంలో రాష్ట్రంలో నూతన మద్యం విధానంలో కొత్త మద్యం షాపులకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయనుంది. కల్లుగీత కార్మికులకి కేటాయించిన 10 శాతం రిజర్వేషన్ పక్కనపెడితే మిగిలిన మద్యం దుకాణాలకు సంబంధించి కూటమి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఇంతకాలం బూమ్ బూమ్ బీర్లు, ప్రిస్టేజ్ మెడల్ విస్కీ, పేరు కూడా తిరగని పేర్లతో బ్రాందీలు తాగిన మందుబాబులు ఇకముందు వాళ్లకు నచ్చిన బ్రాండ్ లిక్కర్ తాగడానికి సిద్ధమవుతున్నారు.

## థాక్రే టీం పట్టు సాధిస్తుందా..?

సిద్ధమైంది. 2014, 2019 ఎన్నికలలో సీటును కైవసం చేసుకున్న రాజ్లే ఇప్పుడు తన సొంత పార్టీ శ్రేణుల నుండి సరికొత్త సవాలును ఎదుర్కొంటున్నారు. ఈ పరిణామం నియోజక వర్గంలో అంతర్గతంగా జరుగుతున్న రాజకీయాలు, పోటీతత్వాన్ని తెలియజేస్తోంది. సేనలోని థాక్రే వర్గానికి తన మద్దతు తెలిపిన మోనికా రాజ్లే భర్త ప్రమేయంతో షెవ్‌గావ్-పతార్డి సీటుకు పోటీ మరింత తీవ్రమైంది. ఈ చర్య రాబోయే ఎన్నికల పోరులో మద్దతును ఏకీకృతం చేయడానికి మరియు విజయావకాశాలను పెంచుకోవడానికి ఒక వ్యూహాత్మక నాటకంగా పరిగణించబడుతుంది. ఈ పరిణామాలతో ఆ ప్రాంతంలో చెప్పుకోదగ్గ శక్తిగా ఉన్న అఘాడీ కూటమికి అడ్డంకి ఏర్పడింది. థాక్రే క్యాంపులో కొత్త అభ్యర్థి ప్రవేశం ప్రస్తుత ఎమ్మెల్యేకు సవాలు మాత్రమే కాదు, కూటమి బలం మరియు ఐక్యతకు కూడా పరీక్షగానే మారుతోంది. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ, ఈ అంతర్గత విభేధాలు మొత్తం ఎన్నికల ఫలితాలను నియోజకవర్గం రాజకీయ దృశ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తాయనే దానిపై దృష్టి ఎక్కువగా ఉంది. కొత్త అభ్యర్థికి మద్దతు థాక్రే వర్గానికి చెందిన మద్దతుదారులు కొత్త అభ్యర్థికి అండగా ఉన్నారు. ఇది నియోజకవర్గ రాజకీయ మిత్రపక్షంలో మార్పును సూచిస్తుంది. అఘాడి సంకీర్ణానికి చెందిన పలువురు సభ్యులు థాకరే వైపు మద్దతుగా మారడంతో ప్రచారం ఊపందుకుంది. ఎంపీ ఎన్నికల తేదీ సమీపిస్తున్న కొద్దీ, నియోజక వర్గంలో హోరాహోరీ పోరుకు సిద్ధమవడంతో అంచనాలు పెరుగుతున్నాయి.

## ఏపీలో నామినేటెడ్ పోస్టుల భర్తీ

వినిపిస్తున్నాయి. అవును.. ఏపీలో పలు నామినేటెడ్ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసింది. ఈ సందర్భంగా 99 మందితో మొదటి నామినేటెడ్ పదవుల లిస్ట్ ను ప్రకటించిన కూటమి ప్రభుత్వం.. 20 కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమించింది. ఈ జాబితాలో టీడీపీతో పాటు జనసేన, బీజేపీ నేతలకు తగిన ప్రాధాన్యత కల్పించారు. ప్రధానంగా ఈ జాబితాలో ఎస్సీ, బీసీ, మైనార్టీ, ఎస్టీలకు పెద్ద పీట వేసినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో 11 మంది క్లస్టర్ ఇన్ ఛార్జ్ లకు పదవులు ఇచ్చిన కూటమి ప్రభుత్వం, ఓ క్లస్టర్ ఇన్ ఛార్జ్ ని ఛైర్మన్ చేసింది. ఇదే సమయంలో ఆరుగురు యూనిట్ ఇన్ ఛార్జ్ లకూ పదవులు ఇచ్చింది. ఇదే సమయంలో ప్రకటించిన పదవుల్లో యువతకు ప్రాధాన్యం ఇచ్చింది. ప్రధానంగా... పార్టీ కోసం క్షేత్ర స్థాయిలో కష్టపడిన సామాన్య కార్యకర్తలకు పదవులు కట్టబెట్టారు సీఎం చంద్రబాబు.

ఈ సందర్భంగా పలు కార్పొరేషన్లకు ప్రకటించిన ఛైర్మన్ల వివరాలను ఒకసారి పరిశీలిద్దాం..!

వక్ఫ్ బోర్డ్ – అబ్దుల్ అజీజ్ (టీడీపీ)
స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఏపీ (శాప్) – ఏ రవినాయుడు (టీడీపీ)
ఏపీ హౌసింగ్ బోర్డ్ – బత్తుల తాతయ్య బాబు (టీడీపీ)
ఏపీ ట్రైకార్ – బోరగం శ్రీనివాసులు (టీడీపీ)
ఏపీ మారిటైం బోర్డ్ – దామచర్ల సత్య (టీడీపీ)
సీడాప్ %–% దీపక్ రెడ్డి (టీడీపీ)
20 సూత్రాల అమలు కమిటీ – లంకా దినకర్ (బీజేపీ)
మార్క్ ఫెడ్ – కర్రోతు బంగార్రాజు (టీడీపీ)
సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ – మన్నె సుబ్బారెడ్డి (టీడీపీ)
ఏపీ ఇండస్ట్రియల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ – మంతెన రామరాజు
పద్మశాలి కార్పొరేషన్ – నందం అబద్ధయ్య (టీడీపీ)
ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ – నూకసాని బాలాజీ (టీడీపీ)
ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్– కొనకళ్ల నారాయణ (టీడీపీ)
ఏపీఎస్ ఆర్టీసీ వైఎస్ ఛైర్మన్ – పీఎస్ మునిరత్నం (టీడీపీ)
పట్టణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కాపొరేషన్ – పీలా గోవింద సత్యనారాయణ (టీడీపీ)
లెదర్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ – పిల్లి మాణిక్యాల రావు (టీడీపీ)
ఏపీ స్టేట్ వినియోగదారుల రక్షణ కౌన్సిల్ – పీతల సుజాత (టీడీపీ)
ఎం.ఎస్.ఎం.ఈ.డీ.సీ. – తమ్మిరెడ్డి శివశంకర్ (జనసేన)
పౌరసరఫరాల కార్పొరేషన్ – తోట మెహర్ సీతారాం సుధీర్ (జనసేన)
ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ – వజ్జ బాబూరావు (టీడీపీ)
ఏపీ టిడ్కో – వేములపాటి అజయ్ కుమార్ (జనసేన)

## జార్ఖండ్‌లో బీజేపీ ఈసారైనా గెలిచేనా..?

కాకుండా జార్ఖండ్‌లో తన పరిధిని విస్తరించడానికి ప్రాంతీయ పార్టీలతో పొత్తులను కూడా చురుకుగా కొనసాగిస్తోంది. ఆల్ జార?ండ్ స్టూడెంట్స్ యూనియన్ వంటి భాగస్వాములతో ఈ వ్యూహాత్మక సహకారం మరియు జనతాదళ్ యునైటెడ్ తో చర్చలు బీజేపీ సామర్థ్యాన్ని పెంచుకునేలా చేస్తోంది. ముఖ్యంగా ఏజేఎస్‌యూతో పొత్తు పెట్టుకోవడం ద్వారా గత ఎన్నికల్లో బీజేపీ కోల్పోయిన గిరిజన ఓట్లను తిరిగి చేజిక్కించుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాంతీయ పార్టీలతో పాలుపంచుకోవడం ద్వారా, బీజేపీ అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తోన్నట్టు కనిపిస్తోంది. సీట్ల భాగస్వామ్య ఏర్పాట్లపైతో ముందస్తు చర్చలు ప్రాంతీయ గుర్తింపు రాజకీయాలను స్వీకరించడం ద్వారా తన స్థానాన్ని పదిలపరచుకోవాలనే బీజేపీ ఉద్దేశం ఏంటో అందరికి అర్థం అయింది. జార?ండ్ ముక్తి మోర్చా యొక్క సాంప్రదాయ పునాదిని బలహీనపరిచే లక్ష్యంతో గిరిజన సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టడం బీజేపీ వ్యూహంలో కీలకమైన అంశం. చంపై సోరెన్ మరియు గీతా కోడా వంటి ప్రభావవంతమైన గిరిజన వ్యక్తులను తన గుప్పిట్లోకి స్వాగతించడం ద్వారా, బీజేపీ గిరిజన ఓటర్లకు గాలం వేస్తోంది. గిరిజనుల గుర్తింపును కాపాడటంలో మరియు అక్రమ వలసలపై ఆందోళనలను పరిష్కరించడంలో పార్టీ నిబద్ధత గురించి అందరికి అర్థం అయ్యేలా ప్రచారం చేస్తోంది ఆ పార్టీ. మరోవైపు, అధికార జేఎంఎం అంతర్గత విభేదాలు మరియు పెరుగుతున్న అధికార వ్యతిరేక సెంటిమెంట్‌తో డీలా పడిపోయింది. ఫిరాయింపులు జేఎంఎం నాయకత్వాన్ని బలహీనపరచడమే కాకుండా ప్రజలకు దూరం అయ్యేలా చేస్తోంది. అవినీతి ఆరోపణలు మరియు నెరవేర్చని వాగ్దానాలు ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ పరిపాలనపై అసంతృప్తికి ఆజ్యం పోశాయి. ఎన్నికలను సోరెన్ పాలనపై రెఫరెండంగా రూపొందించడం ద్వారా, ఓటర్ల మనోవేదనలను పరిష్కరించడానికి బిజెపి తనకు తానుగా ప్రత్యామ్నాయంగా నిలుస్తోంది. జార?ండ్‌లో ఎన్నికల పోరు వేడెక్కుతున్న కొద్దీ, బీజేపీ వ్యూహాత్మక కార్యక్రమాలు, కీలక పొత్తుల నుండి గిరిజన సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వడం వరకు ప్రత్యేక పోటీ ప్రయోజనాన్ని అందిస్తున్నాయి.

## అమలు చేస్తాం

ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ఈ వంద రోజుల పాలన ఉదాహరణగా చెప్పవచ్చని ఎమ్మెల్యే శిరీష దేవి పేర్కొన్నారు. ఒకవైపు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, మరోవైపు అన్న క్యాంటీన్లు , సక్రమంగా ఉద్యోగుల జీతాలు చెల్లింపు, గత ప్రభుత్వం రైతు వద్ద కొన్న ధాన్యానికి బకాయిలను చెల్లించకపోతే, నేడు ఆ బకాయిలు కూటమి ప్రభుత్వం చెల్లించిందని ఆమె స్పష్టం చేశారు. కేంద్రంలో నరేంద్రమోడీని ప్రధానమంత్రిగా చూసేందుకు ఆంధ్రప్రదేశ్ పౌరులు కీలక పాత్ర పోషించడం జరిగిందన్నారు. ఏ ఒక్కరూ ఇబ్బంది పడవద్దని గత ప్రభుత్వం చేసిన బకాయిలన్నింటిని కూటమి ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి తీరుతారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దీపావళి పండుగ సందర్భంగా ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల్లో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించేందుకే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాల ద్వారా గ్రామసభలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి భవిష్యత్తులో కూడా మీ సహాయ సహకారాలు , మీ అభిమానం ఇదే విధంగా కొనసాగాలని ఆమె కోరారు. ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నపరాజు , ఎస్సై పార్థసారథి నేతృత్వంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రంపచోడవరం నియోజకవర్గ అబ్జర్వర్ చెల్లుబోయిన శ్రీనివాస్ , టిడిపి మండల అధ్యక్షులు పుట్టి రమేష్ , జనసేన మండల అధ్యక్షులు గంగాధర్ , అధికారులు , కూటమి నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి

విచారణకు హాజరవుతున్నారు. మిగితా ఎవరూ అటెండ్ అవ్వడం లేదు. నిత్యం విచారణ నుంచి మినహాయింపు కోరుతూ వస్తున్నారు. ఈ రోజు కూడా జరిగిన విచారణకు కేవలం మత్తయ్య ఒక్కరే హాజరయ్యారు. రేవంత్ రెడ్డి, ఉదయ్ సింహా, వేం కృష్ణ కీర్తన్, సండ్ర వెంకట వీరయ్య, సెబాస్టియన్ విచారణ నిమిత్తం కోర్టుకు రాలేదు. దీంతో నాంపల్లి కోర్టు ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. దీంతో వారందరికీ నాంపల్లి కోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది. ఈరోజు విచారణ వరకు మినహాయింపు ఇస్తున్నామని, తదుపరి విచారణకు తప్పకుండా హాజరుకావాల్సిందేనని స్పష్టం చేసింది. వచ్చేనెల 16వ తేదీకి విచారణ వాయిదా వేయగా.. ఆ రోజు ముఖ్యమంత్రి రేవంత్ సహా మిగితా నిందితులు తప్పకుండా కోర్టుకు రావాలని స్పష్టం చేసింది. గతంలో ఏసీబీ కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇటీవల ఆ కేసులో న్యాయస్థానం తీర్పునిచ్చింది. వేరే రాష్ట్రానికి బదిలీ చేసేందుకు అంగీకరించలేదు. మరోవైపు.. ఈ కేసులో ఎలాంటి జోక్యం చేసుకోవద్దని రేవంత్ రెడ్డికి సూచించింది. తాజాగా.. నాంపల్లి కోర్టు ఆదేశాలతో వచ్చేనెల 16న రేవంత్ రెడ్డితోపాటు మిగితా నిందితులు కోర్టుకు హాజరవుతారా లేదా అని ఉత్కంఠ కనిపిస్తోంది. ఒకవేళ హాజరైతే కోర్టు ఎలాంటి తీర్పునిస్తుందని అందరిలోనూ టెన్షన్ వాతావరణం నెలకొంది.

## నేటికి ఎంపీటీసీల పదవీకాలం
## 3 సంవత్సరాలు పూర్తి

### మండల ప్రజాపరిషత్ కేంద్రం నందు ఆనందోత్సాహాల సన్మానాలు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న ఆధ్వర్యంలో నేటికి వై యస్ ఆర్ సి పి ఎంపీటీసీలకు మూడు సంవత్సరాలు పూర్తి కావడంతో భారీ కేకును కట్ చేసి ఒకరి కొకరు పంచుకొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే మండలంలో ఉన్న ఎంపీటీసీలను సాలువతో ఎంపీపీ జ్యోత్స్న ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా వై ఎస్ ఆర్ సి పి ఎంపీపీల ప్రెసిడెంట్ గుర్రాల జ్యోత్స్న విలేకరులతో మాట్లాడుతూ గడిచిన మూడు సంవత్సరాలు ప్రజలకు ఎన్నో సేవలు అందించడం జరిగిందని రాబోయే రెండు సంవత్సరాల్లో ప్రజలకు పార్టీలకతీతంగా అవసరమైన సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. మండలంలో ఆయా గ్రామాల్లో ఎంపీటీసీల దృష్టికి వచ్చిన ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. వైకాపా పార్టీ నుండి ఎంపీటీసీలుగా,ఎంపీపీ గా అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజాకు,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యం మదన్ మోహన్ బాబు, ఎంపీటీసీలు పంతుల వెంకటరమణ,నల్లమోలు భాస్కర్,కో ఆప్షన్ సభ్యులు షేక్ ఇబ్రహీం, కొమ్మిరిశెట్టి వెంకటేశ్వరరావు,ముదునూరి సుబ్బలక్ష్మి,గొర్తి చిన్ని,సూరెడ్డి గంగాభవాని,సుంకవెల్లి సత్యనారాయణ,ఉస్సే ఏసమ్మ తదితరులు పాల్గొన్నారు.

### రాయపాటి సత్యభామ ను మర్యాద పూర్వకంగా కలిసిన
## ఫేమస్ ప్రసాద్,సుగుణ మరెళ్ల



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ సర్పవరంలో ఉదయం రాయపాటి సత్యభామ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు డాక్టర్ రాయవరపు సత్యభామ ను ఫేమస్ ప్రసాద్,సుగుణ మరెళ్ల ఆమెను మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సంధర్బంగా ఆమెకు ఫేమస్ ప్రసాద్ పూల బొకే సమర్పించారు. సత్యభామ మాట్లాడుతూ మా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అలాగే మహిళల అభ్యున్నతి, ఆర్థికంగా వారు ఎదగాలని అనేక కార్యక్రమాలు చేస్తూ ఉంటా మని వివరించారు. ఫేమస్ ప్రసాద్ మాట్లాడుతూ సమాజ సేవలలో ఆమె చేస్తున్న కృషి అభినందనీయం.. అలాగే చిన్నారులకు విద్యను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో అనేక మంది పిల్లలకు స్కాలర్ షిప్స్,మహిళలుకు ఏక్కడ అన్యాయం జరిగినా స్పందించే తీరు, విధానం చాలా బాగుంది అని, రాబోయే రోజుల్లో సమాజానికి ఎన్ని విశిష్ట సేవలు నిర్వహించాలి అని ఫేమస్ ప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు.

## ఎన్.ఎస్.ఎస్ దినోత్సవం

అంటే తనకు ఎంతో గౌరవమని ముఖ్యంగా డాక్టర్ జి.వి.ఎస్ నాగేశ్వరరావు ,డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి అందరికీ స్ఫూర్తివంతమైన వ్యక్తి సహృదయులని ఆమె తెలియజేశారు. ఎస్పీ గంగిరెడ్డి మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ పుట్టిన దగ్గర నుండి తాను వాలంటీర్ గా, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ గా రెండు దశాబ్దాలకు పైచిలుకు సేవలు అందించి వెనుకబడ్డ ఎన్నో గ్రామాల్లో సామాజిక సేవ చేశామని, తన శిష్యుడు డాక్టర్ జి. వి. ఎస్. నాగేశ్వరరావు ,ఎన్నో రాష్ట్రాల్లో నేషనల్ కంటిన్యూజెంట్ లీడర్ గా పిఆర్డి,ఆర్డి క్యాంపులకు వెళ్లి ,రక్త కర్ణుడుగా 56 సార్లు రక్తదానం చేసి అవార్డులు పొందారని, ఢిల్లీలోఎన్.ఎస్. ఎస్ .అవార్డు పొందిన ఏకైక ప్రైవేట్ కళాశాల ఆదిత్య అని చెప్పారు. డాక్టర్ జీవీఎస్ నాగేశ్వరరావు ఎన్.ఎస్.ఎస్. ఊపిరిగా బ్రతుకుతూ వాలంటీర్లకు ప్రేరణస్తూ అనేక సామాజిక ఆధ్యాత్మిక సేవలు నిత్యం చేస్తూనే ఉంటారని, ఇందిరాగాంధీ అవార్డు పొంది, చైనా వెళ్లి, అంతర్జాతీయ ఖ్యాతిని తీసుకొచ్చారని ,చైనా ప్రధాని వీరికి వాచీ బహుకరించారని తెలియజేశారు. మరో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి హెచ్.వి.రమాదేవి డిస్ట్రిక్ట్ బెస్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ గా యూనివర్సిటీ ప్రోగ్రాం ఆఫీసర్ గా అవార్డులు పొందారని, అంతేకాక సిమ్లా, షిల్లాంగ్,ఢిల్లీ అడ్వెంచర్స్ క్యాంప్స్, రెండు ప్రి.ఆర్.డి. క్యాంప్స్ లో ఏ.పీ కంటిన్ జెం ట్ లీడర్ గా పాల్గొని అనేక ప్రశంసలు పొంది, ఆదిత్య కేతనాన్ని ఎగరేశారని చెప్పారు. నగరంలో ఎక్కడ ఎవరికి సేవా కార్యక్రమంకు వాలంటీర్లు కావాలన్నా, ముందు ఆదిత్య నే సంప్రదిస్తారనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్. కె .ఎన్. రెహమాన్ మాట్లాడుతూ తన వాలంటీర్లు ఇటు చదువులోనూ, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ, సేవా కార్యక్రమాల్లోనూ పాల్గొని ఎంతో కీర్తిని తెస్తారని, ఒక్కోసారి వారికి స్ఫూర్తినివ్వడానికి తాను కూడా ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాల్లో పాల్గొనడం జరుగుతుందని, ఇదంతా వారికి ప్రేరణ నిచ్చిన ఛైర్మన్ డా.నల్లమిల్లి శేషారెడ్డి ,డైరెక్టర్ ఎస్ .పి. గంగిరెడ్డి సార్స్ ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ గా స్ఫూర్తి నివ్వడం ఒక ఎత్తు అయితే, ఆదివారం కూడా విశ్రమించకుండా వాలంటీర్లను తయారుచేసిన ప్రోగ్రాం ఆఫీసర్స్ గొప్పతనం అని తన అభినందనలు తెలియజేశారు. డాక్టర్ జీవీఎస్ నాగేశ్వరరావు మాట్లాడుతూ తనగురువు గంగిరెడ్డి స్ఫూర్తి అని, వారు,ప్రిన్సిపాల్స్ సహాయ సహకారాలతోనే తన ఇన్ని కార్యక్రమాలు చేయగలుగు తున్నానని, తన తో పాటు పనిచేసే డా.బి హెచ్.వి.రమాదేవి, కె.మహేశ్వరి, పోలుకొండ సాయి తనకు అత్యంత సహకారం అందజేస్తారనీ తెలియజేశారు. ఈ సభలో ఎన్. ఎస్. ఎస్.సభ్యులు ఎ.దేవి ,జె.ఆర్ ఠాగూర్ పాల్గొని నలుగురు పి. ఓ లకు తమ సహాయ సహకారాలు అందించారు సీనియర్ వాలంటీర్ సుమ అత్యంత క్రమశిక్షణతో వుండే విధంగా పర్యవేక్షించడం జరిగింది. పి సాయి వందల సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

## శాఖలకు బదిలీలు చెయ్యాలి

అధికారులు మీద వెంటనే న్యాయపరమైన శిక్షలు విధించాలని హిందువులు అందరూ నిరసనగా ధర్నా చేసి ప్రస్తుత ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని, అలాగే దేవాదాయ ధర్మదాయ శాఖ లో ఎవరైతే అన్యమతస్తులు ఉద్యోగాలు చేస్తున్నారో వారందరిని కూడా వెంటనే వేరే శాఖలకి బదిలీలు చేసి హిందువులను మాత్రమే హిందూ దేవాదాయ ధర్మదాయ శాఖలో ఉంచి హిందూ ధర్మాన్ని కాపాడుతూ హిందువులకు మాత్రమే ఎండోమెంట్లో అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం జీవో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. అలాగే ఈ విషయాలని వెలుగులోకి తీసుకువచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలుపుతూ పవన్ చేపట్టిన ప్రాయచ్చిత్త దీక్షకు మద్దతుగా కొంతమూరు షణ్ముఖపీఠం నందు కంకణ దీక్ష చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జె సత్యశ్రీనివాస్,ఎస్ఎస్ఎఫ్ కె శ్రీనివాస్,ఎస్ ఎస్ ఎఫ్ మల్లేశ్వరరావు, దండమూడి తేజ,తాడేపల్లి నాగరాజు, పామర్తి నాగరాజు,జె మోహన్ కామేష్,ఏం రవికుమార్,డి జె దుర్గ, చక్రరావు,అప్పలకొండ,పి కాసులమ్మ, జి శారద,కే శ్రావ్య,బి లక్ష్మీ,అర్ శ్రీలక్ష్మీ,ఎ పోశమ్మ,ఏం రాఘవ తదితరులు పాల్గన్నారు•

## ఎడిటర్ వాయిస్

### మోదీ పాలనకు ప్రజాభి'వంద'నం

వికసిత్ భారత్ సంకల్పం సాకారం లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ బలమైన పునాదులు వేస్తున్నారు. ఒక నిర్ణయాత్మక, మహా సంకల్ప సాధన కోసం మార్గనిర్దేశనం చేస్తున్నారు. మునుపెన్నడూ లేనిరీతిలో సమాజంలోని ప్రతి వర్గానికి సాధికారతనిచ్చేలా దూరదృష్టితో నిర్ణయాలు తీసుకుంటూ, సంక్షేమ పథకాలు చివరి వ్యక్తి వరకు చేరేలా పాలన అందిస్తున్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా పేదలు, మధ్యతరగతి, అణగారిన ప్రజల అభ్యున్నతి, సంక్షేమం కోసం కీలక సంస్కరణలు తీసుకొచ్చారు. మోదీ 3.0 మొదటి వందరోజుల పాలనలో రూ.15 లక్షల కోట్ల పెట్టుబడులతో వ్యవసాయం, మౌలికవసతులు సహా వివిధ కీలక రంగాలకు పెద్దపీట వేశారు. ఎన్‌డీఏ ప్రభుత్వం మూడోసారి అధికా రంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకుంది. మోదీ పాలనను పరుగులు పెట్టిస్తున్నారు. పేద, మధ్యతరగతి ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పథకాలు, విద్య, వైద్యం, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు, రోడ్లు, రైల్వేలు, భద్రత, ఇంధనం, సాంకేతికత వంటి అనేక రంగాలలో గత వంద రోజుల పాలనలో మోదీ ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలు తీసుకుంది. దేశ ప్రగతిలో గణనీయ భాగస్వామ్యం రీత్యా వ్యవసాయానికి భవ్యమైన భవిష్యత్తును కల్పించేలా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది. రైతుల సమస్యల పరిష్కారంతో పాటు ఆదాయం రెట్టింపు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోంది. ఇటీవల పీఎం కిసాన్ నిధి 17వ వాయిదా కింద 9.3 కోట్ల మంది రైతులకు 20 వేల కోట్లు అకౌంట్లలో జమచేసింది. వంద రోజుల పాలనలో వ్యవసాయ రంగంలో సాంకేతికతను వినూత్న ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ.. గ్రామీణ పరిశ్రమలు, స్టార్టప్ కంపెనీలకు అండగా నిలిచేలా 750 కోట్ల రూపాయలతో 'అగ్రిష్యూర్' పథకాన్ని ప్రారంభించింది. గోధుమలను నిల్వ ఉంచడానికి 3 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన ధాన్యాగారాలను ఏర్పాటు చేసింది. 2024-25 ఖరీఫ్ సీజన్‌కు కనీస మద్దతు ధరను పెంచి, రైతాంగానికి రూ.2 లక్షల కోట్లు ప్రయోజనం చేకూర్చింది. వ్యవసాయాన్ని సుస్థిరం చేసేందుకు ఆర్థిక, సామాజిక, పర్యావరణ అంశాలకు విధివిధానాల రూపకల్పన చేసింది. విపత్తుల నుంచి రైతులను రక్షించేందుకు అవసరమైన వ్యవస్థను నిర్మించింది. 2 వేల కోట్ల నిధులతో 'మిషన్ మౌసం' పథకాన్ని ప్రవేశపెట్టింది. మత్స్యకార రంగం బలోపేతానికి 5 ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కులను ఏర్పాటు చేసింది. ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా రూ.28,602 కోట్లతో దేశవ్యాప్తంగా 12 పారిశ్రామిక స్మార్ట్ సిటీస్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా 2,361 కోట్ల నిధులతో ఒక ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీని తెలంగాణలోని జహీ రాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించింది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# స్వయం ఉపాధి కల్పన పథకాలకు ప్రాధాన్యమివ్వాలి

## బ్యాంకర్లు కు పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం సెప్టెంబర్ 24: వ్యవసాయ ఆధారిత ప్రాంతం కోనసీమ జిల్లాలో ప్రాథమిక రంగ సెక్టర్ గా ఉన్న వ్యవసాయం, వాటి అనుబంధ స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకై రుణాల కల్పనలో ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ బ్యాంకర్లకు పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లాస్థాయి సమీక్షా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వార్షిక రుణ ప్రణాళికగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను వివిధ రంగాలకు కలిపి రూ. 14, 259 కోట్లు లక్ష్యంగా నిర్దేశించిందిగా జూన్ 30 నాటికి రూ. 5,965 కోట్ల మేర రుణాల కల్పనతో సుమారుగా 41.80 శాతం మేర లక్ష్య సాధన జరిగిందన్నారు. ప్రతి బ్యాంకు బ్రాంచి మేనేజర్లు తమకు నిర్దేశించిన వార్షిక రుణ లక్ష్యాలు చేరు కోవాలన్నారు. తొలుతగా గత సమావేశంలో మినిట్స్ పై తీసుకున్న చర్యలను సమీక్షించారు. అదేవిధంగా పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వ ప్రాధాన్య పథకాల అమల్లో భాగస్వాములు కావాలని బ్యాంకర్లకు జిల్లా కలెక్టర్ సూచించారు. అత్యంత కీలకమైన వ్యవసాయం, పారిశ్రామిక రంగాలతో పాటు స్వయం ఉపాధి కల్పన పథకాలకు ప్రాధాన్యమివ్వాలని జిల్లా కలెక్టర్ బ్యాంకుల ప్రతి నిధులకు సూచించారు. ఈ సందర్భంగా వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాల సాధన, వ్యవసాయం, ఎంఎస్ఎంఈ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు-బ్యాంకు లింకేజీ, ఆర్థిక సాక్షరత కార్యక్రమాలు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో బ్యాంకింగ్ రంగానికి సంబంధించిన అంశాల్లో పురోగతి తదితరాలపై చర్చించారు. తొలుత ఎల్డీఎం వర్మ జీవనోపాదులు పెంపు, గ్రామీణ శిక్షణ కార్యక్రమాలు, వార్షిక రుణ ప్రణాళికలో సాధించిన



పురోగతి, ప్రస్తుతం నడుస్తున్న యూనిట్లులో ఉత్పాదకను పెంపుదలకే చేపట్టిన చర్యలు, ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా పథకం, మత్స్య, పశుసంవర్ధక శాఖలలో ప్రభుత్వ రుణంతో ముడి పడి ఉన్న పథకాల అమలు తీరు, స్వయం సహాయక సంఘాల ద్వారా ఉత్పాదకత యూనిట్లు మంజూరు, టీడ్కో గృహ నిర్మాణాల రుణాల కల్పన రీపేమెంట్, ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన, ప్రధానమంత్రి ముద్ర యోజన నాబార్డ్ ద్వారా యూనిట్లు స్థాపన ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన చిన్న తరహా అభివృద్ధి బ్యాంకు ద్వారా యూనిట్లు స్థాపన, ఇత్యాది అంశాలలో పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో మొత్తం 294 బ్యాంకు బ్రాంచిలు వున్నట్టు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సర వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాల సాధనను వివరించారు. చిన్న, మధ్య తరహా సంస్థలకు సంబందించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతిని తెలియజేశారు. బ్యాంకులు, బ్రాంచీల వారీగా ప్రగతి ప్రజా సంక్షేమం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన వివిధ పథకాలు, కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయడంలో బ్యాంకులది కీలకపాత్రని, ప్రభుత్వ ప్రాధాన్యతల ఆధారంగా బ్యాంకులు, బ్రాంచీల వారీగా లక్ష్యాల సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రవేశపెట్టిన పథకాల ద్వారా పూర్తి స్థాయిలో సమాజానికి ప్రయోజనాలు లభించేలా బ్యాంకులు కృషి చేయాలన్నారు. ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిష్కరిం చాలని, అర్హులైన వారిని స్వయం ఉపాధి దిశగా నడిపించేందుకు కృషి చేయాలన్నారు. ఆర్థిక సాక్షరత కార్యక్రమాలను క్రియాశీలకంగా నిర్వహించి సమాజంలో ఆర్థిక అక్షరాస్యతపై పూర్తిగా అవ గాహనను పెంపొందించాలన్నారు. బ్యాంకుల సేవలపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల జీవన ప్రమా ణాల ను పెంచేందుకు ప్రభుత్వం అమలు చేసే వివిధ సంక్షేమ పథకాలు, ఎగు మతుల కార్యక్రమాల ద్వారా సమాజ ఆర్థిక అభివృద్ధిలో బ్యాంకులు కీలక పాత్ర పోషించాలని, సమష్టి భాగ స్వామ్యంతో ప్రజల ఆర్థిక సాధికారత కు కృషి చేయాలని కోరారు. రుణాల మంజూరుకు సంబంధించిన దరఖాస్తు లను త్వరతగతిన పరిష్కరించి అర్హులకు మేలు జరిగేలా చూడాలన్నారు. సూర్య ఘర్ పథకం ను సముద్ర తీర లంక ప్రాంత గ్రామాలలో ఎక్కువగా యూనిట్లు గ్రౌండ్ చేయాలని ఇన్వర్టర్ సౌకర్యం కూడా కల్పనకు యోచన చేయాలని సూచించారు. జిల్లా వార్షిక రుణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ ఈ సంద ర్భంగా ఆవిష్కరించారు ఈ సమావేశంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం హనుమ కుమారి యు బి ఐ రీజినల్ మేనేజర్ సాయి మనోహర్ డీఆర్డీఏ పీడి డాక్టర్ శివ శంకర్ ప్రసాద్, ప్రియం వదా, జిల్లా వ్యవసాయ అధికారి వి బోసు బాబు, జిల్లా పశుసంవర్ధక అధికారి వెంకట్రావు, నాబార్డ్ ఏజీఎం స్వామి నాయుడు, జీఎం డీఐసీ పీకే ప్రసాద్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు జిల్లాస్థాయి అధికారులు హాజరయ్యారు.

# ఆ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలి

## - బీఎస్పీ కొవ్వూరు అధ్యక్షుడు గూడ సూర్య సందీప్ డిమాండ్

**కొవ్వూరు,విశ్వంవాయిస్ న్యూస్:** ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫ్లెక్సీని ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు చింపడం అనేది దురదృష్టకరమైన సంఘటన అని కొవ్వూరు నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు గూడ సూర్య సందీప్ అన్నారు. ఫ్లెక్స్ చింపిన రఘురా మకృష్ణన్ రాజు పై తగిన చర్యలు




తీసుకోవాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాకినాడలో దళిత ప్రొఫెసర్ పై దుర్భాషలాడిన జనసేన ఎమ్మెల్యే పంతం నానాజీ పై తగిన చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వానికి తెలిపారు. ఈ విషయంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇంకా నోరు విప్పకపోవడం హాస్యాస్పదకంగా ఉందని తెలిపారు.

# పుల్లేటికుర్రు పంచాయతీ బిల్లు కలెక్టర్ గుండెపోటుతో మృతి



**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్** : పుల్లేటికుర్రు పంచా యతీలో బిల్ కలెక్టర్ గా పని చేస్తున్న మోహన్ మంగళవారం ఉదయం గుండెపోటు రావడంతో మృతి చెందాడు . మోహన్ మృతి పట్ల పుల్లేటికుర్రు గ్రామ పం చాయతీ పరిధిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆ గ్రామంలో మోహన్ అందరికీ సుపరిచితుడు . చిన్న వయసులోనే సచివాలయం ఉద్యోగం వచ్చింది. పుల్లేటికుర్రు పంచాయతీలో బిల్లు కలెక్టరుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మంగళవారం గుండెపోటుతో మరణించిన సంగతి తెలుసుకొని తోటి సహచర ఉద్యోగులు దిగ్భ్రాంతి చెందారు. పుల్లేటికుర్రు సర్పంచ్ జల్లి బాలరాజు, పంచాయతీ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు బిల్లు కలెక్టర్ మోహన్ మృతి తీరని లోటు అని అన్నారు.

# దేవస్థానం ఈవోగా వీర్రాజు బాధ్యతలు స్వీకరణ




**కాకినాడసిటీ : విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ నగరంలోని పేరెన్నికగన్న శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారి ఆలయయానికి కార్యనిర్వహణాధికారి (ఇఓ)గా ఉండవిల్లి వీర్రాజు చౌదరి మంగ ళవారం దేవస్థానంలోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఉండవల్లి చింతలూరు నూకాంబిక దేవస్థానం ఇవోగా విధులు నిర్వహిస్తూ ఇక్కడికి వచ్చారు. ఈయన ఇంతకుముందు కాకినాడ రూరల్ సర్పవరం బావన్నారాయణ స్వామి దేవస్థానం, కాకినాడ భానుగుడి దేవస్థానంలకు ఇఓగా బాధ్యతలు నిర్వహించారు. ఉండ విల్లి రాష్ట్ర దేవాదాయ శాఖ కార్యనిర్వాహనాధికారుల సంఘానికి ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. ఇక్కడ పనిచేసిన సిహెచ్ విజయభాస్కర్ రెడ్డి కాకినాడ సంత చెరువు కనకదుర్గమ్మ దేవస్థా నమునకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఉండవిల్లి వీర్రాజు మాట్లాడుతూ రానున్న దసరా వేడుకలకు అమ్మవారి జాతర మహెూత్సవాలు పటిష్టమైన ఏర్పాట్ల మధ్య భక్తులకు ఇటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహిస్తానని ఉండవిల్లి చెప్పారు.

# ఎపి సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ గా తోట సుదీర్ నియామకం

## శుభాకాంక్షలు తెలిపిన రూరల్ ఎమ్మెల్యే పంతం



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్** : కాకినాడ రూరల్. కాకినాడ జనసేన పార్టీ సిటీ అధ్యక్షులు న్యాయవాది తోట సుదీర్ ఎపి సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ గా నియమించిన సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆయన నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచెం తో శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ జనసేన పార్టీలో కష్ట పడి పనిచేసిన వారికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సముచిత స్థానం కల్పిస్తారని అనడానికి ఇది నిదర్శనం అన్నారు.



# కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి చిట్టిబాబు ప్రమాణ స్వీకారంలో రసాబాస

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు కొండేటి చిట్టిబాబు ప్రమాణ స్వీకారం రసాబాసగా మారింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తూరి శ్రీనివాస్ ను ప్రోటోకాల్ ప్రకారం స్టేజ్ మీదకు ఆహ్వానించకపోవడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కామన ప్రభాకరావు స్టేజ్ పైకి ఒక్కొక్కరిని ఆహ్వానించారు. ఈ క్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తూరి శ్రీనివాస్ పేరును మరిచిపోయారు. అక్కడే ఉన్న కొంతమంది కాంగ్రెస్ నేతలు జరిగిన తప్పిదాన్ని గుర్తించి కామన ప్రభాకరరావుకు చెప్పడంతో వెంటనే ఆయన శ్రీనివాస్ ను ఆహ్వానించారు. అప్పటికే అసహనానికి గురైన శ్రీనివాస్ ప్రభా కరరావుతో వాగ్వాదానికి దిగారు. ఇదంతా అక్కడే ఉన్న సిడబ్లుసి సభ్యుడు గిడుగు రుద్రరాజు సాక్షి గా జరగడంతో కొత్తూరి శ్రీని వాస్ కు సర్ధిచెప్పి మరొకసారి ఇటువంటి సంఘటన జరుగ కుండా జాగ్రత్త తీసుకోవాలని ప్రభాకరరావును మందలించారు.

# రఘురామకృష్ణం రాజును అరెస్ట్ చేయ్యాలి

## నిరసనకు దిగిన జేఏసీ నాయకులు



**మామిడికుదురు విశ్వం న్యూస్ :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీ చింపిన ఉండి ఎమ్మెల్యే రఘు రామకృష్ణంరాజును వెంటనే అరెస్టు చేయ్యాలంటూ జేఏసీ నాయకులు నిరసనకు దిగారు. ఈమేరకు డాక్టర్ బీఆర్ అం బేద్కర్ కోనసీమజిల్లా రాజోలు నియోజక వర్గంలోని గెద్దాడ గ్రామంలో మంగ ళవారం ఆందోళన చేబడుతూ రఘురామకృష్ణం రాజును అరెస్ట్ చేయ్యాలంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం రఘు రామ కృష్ణంరాజు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఉద్దేశ్యపూర్వకంగా అంబేద్కర్ ఫ్లెక్సీని చింపేసి సామాజిక వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చ గొట్టడానికి ప్రయత్నించిన రఘు రామకృష్ణరాజు పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బత్తుల మురళీ కృష్ణ, చింతా రాజ బాబు, కొల్లాబత్తుల సతీష్, చింతా మధు, చింతా దుర్గాప్రసాద్, గుబ్బల నాగరాజు, ఎంపిటిసి జవ్వాది సత్తిబాబు, విప్పర్తి మహేష్, జిల్లెళ్ళ శ్రీనివాస్, బద్రీ,గూటం రాజేష్, గూటం వెంకటేష్,కుసుమ గణేష్, బొండాడ శ్రీను, మందపాటి మధు,ఇంజేటి రఘు, కాకర నరసింహం, మధుర కోటేశ్వరరావు, ఇంజేటి రాము,కొనుకు నానాజీ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సాగు పథకాలపై అవగాహన కల్పించాలి

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్** రైతు సాగు పథకాలపై అవగాహన కల్పించాలి ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలని పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పర్వత సురేష్ మండల వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికార్లకు సూచించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం మండపం, శంఖవరం గ్రామాల్లో వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని గ్రామాల్లో రైతులకు సాగు పథకాలను గూర్చి అవగాహనా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని పర్వత సురేష్ సూచించారు. అనంతరం పంట నమోదు, ఈకేవైసీ, పంటల బీమా, ఉద్యాన పంటలు, రాయి తీలు, మల్బరీ తోటల పెంపకం, రాయితీలు, పశు వులకు సోకే వ్యాధులు, నివారణా చర్యలు, పశువుల భీమా, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, వివిధ కషాయాల తయారీ, కొబ్బరిని ఆశించే తెల్ల దోమల నివారణ వంటి అంశాలపై రైతులకు అధికారులు




సూచించారు. అనంతరం రైతులతో వరి, ప్రత్తి, అరటి, జీడి మామిడి తోటలను పరిశీలించి చీడ పీడల నివారణా మార్గాల గూర్చి అవగాహన కల్పించారు. రైతు పంటలకు ఎలుకల వల్ల కలిగే నష్టం, నివారణా మార్గాలు వివరించి బ్రోమోడయోలిన్, నూకలు కలిపిన మందు పొట్లాలను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి పడాల గాంధీ, ఉద్యానవనశాఖ అధికారి అరుణ్ కుమార్, పశువైద్య శాఖ, పట్టు పరిశ్రమ శాఖ సహాయకుడు, ఉప సర్పంచ్ కుమార్, నాయకులు చిన్న, వాసు, వ్యవసాయ ఉద్యాన సహాయకులు శ్యాం సుందర్, వికాస్, విలియం, బిందు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సోమరాజు, లోలాక్షి, రమణ, సూర్యప్రకాశ్, సుబ్బారావు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

బుధవారం/ సెప్టెంబర్/25/2024

www.viswamvoice.com




### బొబ్బిల్లంక గ్రామములో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన
## బత్తుల వెంకటలక్ష్మి



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** సీతానగరం మండలం బొబ్బిల్లంక గ్రామానికి చెందిన వెంకటరమణ కుమారుడు అంజి ఇటీవల యాక్సిడెంట్ లో గాయపడిన విషయం తెలుసుకుని రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి వారి కుమార్తె వందనాంబిక వారిని కలిసి ప్రస్తుత ఆరోగ్య పరిస్టితి అడిగి తెలుసుకుని దైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పోలిన వారి పుట్టినరోజు
## వేడుకలో పాల్గొన్న బత్తుల



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలం బొబ్బిలంక గ్రామానికి చెందిన పోలిన పృథ్వి, లిఖిత వారి ఆహ్వానం మేరకు రాజమండ్రి కాతేరు ఫంక్షన్ హాల్ నందు ఘనంగా జరిగిన పోలిన వారి మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని చి" అరనాష్ ను రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి వారి చిన్న కుమార్తె బత్తుల వందనంబిక మరియు రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఐఎస్ అనే సంస్థ తమను
## నిలువునా ముంచేసింది



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఐఎస్ అనే సంస్థ తమను నిలువునా ముంచేసిందని, యుట్యూబ్ లో వచ్చే వీడియోలు చూసి లైక్ కొడితే ప్రతీరోజు డబ్బులు తమ ఖాతాల్లో పడతాయని చెబితే చాలా మంది నిరుద్యోగులు సంస్థ యాజమాన్యం మాటలు నమ్మి వేలాది రూపాయలు డబ్బులు కట్టి మోస పోయారని రాజమహేంద్రవరానికి చెందిన చింతపల్లి గౌతమ్ ఆవేదన వ్యక్తం చేసాడు. ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో గౌతమ్‌తో పాటు మణికంఠ మాట్లాడుతూ నిరుద్యోగులు చాలా మంది వారి ప్రకటనలు ఆన్‌లైన్‌లో చూపి మోసపోయారని ప్రతీ ఒక్కరు 2వేల 100 నుంచి 18 వేల500 వరకు సుమారు 500 మందికి పైగానే చెల్లించి ఇప్పుడు రోడ్డున పడ్డారని పేర్కొన్నారు. ఆ సంస్థ ఆరు నెలల నుంచి వ్యాపార కార్యకలాపాలతో పాటు సామాజిక సేవలు కూడా నిర్వహిస్తోందన్నారు. నగరంలో కూడా పలుకు, అమ్మ,నాన్న సేవా శ్రమం, గౌతమీ జీవకారుణ్య సంఘం వంటి సంస్థల్లో అనాధలు, వృద్ధులు, వికలాంగులకు చీరలు, మందులు, బ్యాగులు కూడా పంపిణీ చేసారు. గౌతమీ జీవకారుణ్య సంఘంలో జరిగిన కార్యక్రమంలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తమ విజ్ఞప్తి మేరకు పాల్గొన్నారన్నారు. సంస్థ డబ్బులు కట్టించుకుని మోసం చేసి విషయం తెలుసుకుని ఆయన దృష్టికి తీసుకుని వెళ్లగా వెంటనే ఈ విషయాన్ని అందరికి తెలియచేయాలని సూచించారు. ఈ సంస్థలను ఆయనెక్కడా ప్రమోట్ చేయలేదన్నారు. తాము కూడా తమ కుటుంబ సభ్యులతోనే డబ్బులు కట్టించామని, అయితే బయటి వ్యక్తులు చాలా మంది డబ్బులు కడితే సంస్థ ప్రతినిధి అప్పలరెడ్డి మోసం చేసారన్నారు. దీనిపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేస్తామని తెలిపారు. గోపి,సాయి, వీరబాబు పాల్గొన్నారు.

### హిందువుల ఆరాధ్యదైవమైన వెంకటేశ్వరస్వామి
# లడ్డు వివాదంపై సిబిఐ విచారణ చేపట్టాలి
### కాంగ్రెస్ నిరసన దీక్షలో సిడబ్ల్యూసి సభ్యుడు గిడుగు రుద్రరాజు, టి కె విశ్వేశ్వరరెడ్డి డిమాండ్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది హిందువుల ఆరాధ్య దైవమైన తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం పై ఏర్పడిన వివాదంపై సిబిఐ విచారణ జరిపించాలని సిడబ్ల్యూసి సభ్యులు గిడుగు రుద్రరాజు డిమాండ్ చేశారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి పిలుపుమేరకు మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టీకే విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గిడుగు రుద్దరాజు మాట్లాడుతూ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది శ్రీవారి భక్తులలో ఆందోళన నెలకొంది అన్నారు. ఈ వివాదంలో నిజాలు నిగ్గు తేల్చేందుకు కూటమి ప్రభుత్వం వెంటనే సిబిఐ విచారణకు ఆదేశించాలని కోరారు. శ్రీవారిని కూడా రాజకీయాల్లోకి లాగడం సరికాదన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి



వంద రోజులు పూర్తి అవుతుందని అయితే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు.. ప్రత్యేక హెూదా, విభజన హామీలు, రైల్వే జోన్, విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ నిలుపుదల వంటి సమస్యలతో పాటు సంక్షేమం, అభివృద్ధి పై ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి పెట్టడం లేదన్నారు. హామీలను నెరవేర్చలేని దుస్థితిలో తిరుమల లడ్డు నాణ్యత అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సిట్ ఎందుకు ఏర్పాటు చేయలేకపోయారని ప్రశ్నించారు. తిరుమల లడ్డు నాణ్యత అంశంపై సిబిఐతో సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కేంద్ర విచారణ సంస్థతో విచారణ జరిపిస్తేనే నిజాలు నిగ్గు తేలుతాయని అన్నారు. తిరుమల తో పాటు దేవాలయాల్లో అందించే ప్రసాదాల్లో నాణ్యతను పాటించాల్సిన అవసరం ఉందన్నారు. అందరి మనోభావాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందన్నారు. 2014 నుండి 2024 వరకు అనుమతించిన ప్రత్యేక దర్శనాలపై కూడా విచారణ జరిపించి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. స్వామివారి కొండను పవిత్రంగా ఉంచాలని కోరారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తిరుమల లడ్డు నాణ్యత పై టీటీడీ ఈవో శ్యామలరావు చేసిన ప్రకటన భక్తులలో ఆందోళన కలిగిస్తుంది అన్నారు. ఈ అంశంపై సిబిఐ లేదా సుప్రీంకోర్టు హైకోర్టు సిట్టింగ్ జడ్జిలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సిట్ విచారణపై తమకు నమ్మకం లేదన్నారు. సిబిఐ విచారణ జరిపించే బాధ్యతను బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నగర అధ్యక్షులు బాలేపల్లి మురళీధర్, పిసిసి సభ్యుడు బోడా వెంకట్,పిసిసి కార్యదర్శులు బెజవాడ రంగా అబ్దుల్లా షరీఫ్ నాయకులు చింతాడ వెంకటేశ్వరరావు,కాటం రవి, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు పట్నాల శ్రీనివాస్ ,బత్తిన చందర్రావు,ఐ సత్యనారాయణ, కిషోర్ కుమార్ జైన్, బిల్డర్ బాబి, రాజు, బాలాజీ శర్మ,కొవ్వూరు నగర కాంగ్రెస్ అధ్యక్షులు గంధం బాబ్జి,రాజానగరం ఇంచార్జ్ ముండ్రు పెదబాబు, నిడదవోలు నాయకులు చిన్నం మురళి, భావన రమేష్, కొత్తూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు. టికె విశ్వేశ్వరరెడ్డి, బాలేపల్లి మురళీధర్ లు దీక్షలో కూర్చోగా కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు.

# గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి
### సినీ దర్శకుడు నటుడు రచయిత కాశీ విశ్వనాథ్



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో వినాయకుడు గుడి చెరువుగట్టు సమీపంలో పార్వతీ తనయ గణపతి దేవా ఆలయ కమిటీ యలమాటి రాజేష్ ఆధ్వర్యంలో 4,000 మందికి జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో సినీ దర్శకుడు,నటుడు, రచయిత కాశీ విశ్వనాథ్ పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాలను వడ్డించడం అందరినీ ఆకట్టుకుంది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల పోలీస్ అధికారి డి రామ్ కుమార్,కూటమి నాయకులు కాండ్రు శ్రీను,కాండ్రు విశ్వనాథం,మండ రాంబాబు,పాలచర్ల పూసల బాబు,దాసరి రమేష్ గణపయ్య మండపం వద్ద టెంకాయలను కొట్టి అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సినీ దర్శకుడు కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ పూర్వం ప్రజలు పాలవెల్లి కట్టి భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరుని పూజించేవారని నేటి యువత పల్లె,పట్టణాల్లో గణనాధుని పూజించడం మంచి పరిణామమని అన్నారు. ఏడు సంవత్సరాలగా యలమాటి రాజేష్ గణనాధుని ఉత్సవాలు జరపడం వలన గ్రామానికి తప్పనిసరిగా మంచి జరుగుతుందని అన్నారు. నేటి యువత చెడు మార్గాలలో కాకుండా మంచి మార్గాలలో నడవాలని కోరుకుంటున్నానని తెలిపారు. విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుతున్నానని అన్నారు. ఈ నేపథ్యంలోనే యలమాటి రాజేష్ మాట్లాడుతూ గణేష్ శోభాయాత్రను శాంతియుత వాతావరణంలో చేపట్టామని సినీ దర్శకుడు నటుడు రచయిత కాశీ విశ్వనాథ్ గణపతి ఉత్సవాల అన్నదానం కార్యక్రమానికి ఆహ్వానించగానే రావడం పై మా కమిటీకి ఎంతో ఉత్సాహాన్ని కలిగించిందని అన్నారు. ఆయనకు ఆ వినాయకుడు ఆయురారోగ్యాలను అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లే లాగున ఆ భగవంతుడు ఆశీస్సులు ఇవ్వాలని కోరుతున్నానని అన్నారు. కాండ్రు శ్రీను మాట్లాడుతూ అన్ని దానాల్లో అన్నదానం గొప్పదని కూటమి నాయకులకు,ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. పాలచర్ల పూసల బాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో వినాయకుడిని పూజించడం వలన హిందూ మతాన్ని గౌరవించిన వారమవుతామని అన్నారు. ఇప్పటికే ఎంతోమంది మత సాంప్రదాయాన్ని పాటిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ బాబ్జి,మామిడాల సుబ్రమణ్యం, పాలపు పోసియ్య,సాశ్వ హరికృష్ణ,సాశ్వ ఆదినారాయణ,సాశ్వ రవి,తానిక సాయి,ఉలవ శెట్టి అరుణ్,కద్రి రవిచంద్ర,చిట్టూరి నాగలక్షణ సాయి, ఇండిగిమెల్లి అబ్బులు,నేతల గాంధీ,పందుళ్ళ మల్లికార్జున్,సాశ్వ రామారావు,సువల వెంకట రామారావు,కాపా దుర్గాప్రసాద్, మద్దాల నాని,పార్వతి తనయ గణపతిదేవ ఆలయ కమిటీ, కూటమి నాయకులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ స్టీరింగ్ కమిటీ చైర్ పర్సన్‌గా
## ఎంపీ పురందేశ్వరి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సిపిఎ) ఇండియా రీజియన్ ప్రతినిధిగా కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ స్టీరింగ్ కమిటీ సభ్యురాలిగా నామినేట్ అయ్యారు. ఈమేరకు లోక్ సభ స్పీకర్ ఓ బిర్లా ఉత్తర్వులు ఇచ్చారు. 2026 చివరి వరకు ఈ నియామకం వర్తిస్తుంది. సిపిఎ ఇండియా రీజియన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలుగానే కాకుండా మహిళా పార్లమెంటేరియన్లు, స్టీరింగ్ కమిటీకి చైర్‌పర్సన్‌గా కూడా ఆమె వ్యవహరిస్తారని ఆఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

### హామీల ఊసెత్తకుండా లడ్డూ డ్రామా...
# కూటమి పాలనంతా కక్షసాధింపు పాలనే

కల్తీ నెయ్యిని లడ్డూలో వినియోగించారా..?
సిఎం వద్ద ఆధారాలేమైనా ఉన్నాయా?
ఎస్సీలపై దాడులు ఎక్కువయ్యాయి
మాజీ ఎంపి జీ.వి హర్షకుమార్

**రాజమహేంద్రవరం,విశ్వంవాయిస్ న్యూస్:** అసలు సమస్య అంటూ లేని చోట పెద్ద సమస్యగా చిత్రీకరించే విధంగా తిరుమల లడ్డూ తయారీకి వినియోగించే నెయ్యి కల్తీ కాబడిరదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోపణలు చేసి భక్తులను ఆందోళనకు గురిచేశారని మాజీ ఎంపి జీవి హర్షకుమార్ పేర్కొన్నారు. స్థానిక లూథర గిరి కాంపౌండ్‌లోని రాజీవ్‌గాంధీ కళాశాలలోని సమావేశపు హాలులో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో హర్షకుమార్ మాట్లాడుతూ జంతువు కొవ్వినుతో కల్తీ కాబడింది చెబుతున్న నెయ్యిని లడ్డూల్లో వినియోగించారా? అందుకు ఆధారాలేమైన చంద్రబాబు దగ్గర ఉన్నాయా అని ప్రశ్నించారు. ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు స్థాయి నాయకుడు ఆరోపణలు చేయడం తగదన్నారు. కల్తీ నెయ్యి లడ్డూ తయారీలో వినియోగించారనడానికి నాలుగేళ్ళ క్రితం పరీక్ష చేయించిన ల్యాబ్ రిపోర్ట్‌గానీ, ఏడాది క్రితం పరీక్ష చేయించిన ల్యాబ్ రిపోర్ట్ గానీ ఉందాని నిలదీశారు. మీరు అధికారంలోకి వచ్చిన



తర్వాత నెయ్యి నాణ్యతను తనిఖీ చేయించి ఆ రిపోర్ట్ ఆధారంగా ఆరోపణలు చేయడం తగదన్నారు. చంద్రబాబు, మోదీలు జిగినీ దోస్తులని జమ్మూకాశ్మీర్, హర్యానా ఎన్నికల నేపథ్యంలో వీరి పాలన వైఫల్యాల నుండి ప్రజల ఆలోచనలను పక్కకు తిప్పేందుకు ఆడుతున్న డైవర్షన్ పాలిటిక్స్ అని దుయ్యబట్టారు. నెయ్యిలో కల్తీ జరిగిందంటున్నారే తప్ప, ఆ నెయ్యి లడ్డు తయారీలో వినియోగించినట్లు ఆధారాలు చూపించడంలో చంద్రబాబు పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. నెయ్యి కల్తీపై సిబిఐ విచారణ జరిపించాలని మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి డిమాండ్ చేస్తుంటే చంద్రబాబు ఎందుకు సిట్‌తోనే విచారణ జరిపిస్తామని చెబుతున్నారని ప్రశ్నించారు. నెయ్యి కల్తీపై కేవలం కుట్రపూరితంగానే ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. హిందుత్వాన్ని పెంచడానికి సిఎం, డిప్యూటీ సిఎంలు కష్టపడుతున్నా రన్నారు. మేమే పోరాడాలా? ప్రజలు బయటకు వచ్చి పోరాడరా అంటూ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు చూస్తూంటే ప్రజలను రెచ్చగొట్టే విధంగా ఉన్నాయన్నారు. ఉన్నత స్థానంలో ఉండి ఇటువంటి వ్యాఖ్యలను చేసిన వారిని వెంటనే పదవి నుంచి తొలగించాల్సి ఉందన్నారు. ఆయన కష్టపడుతున్నారు,ఆయన శ్రమ పడుతుంటే తాను ఏవిధంగా సినిమాల్లో నటించగలను అంటూ చేస్తున్న వ్యాఖ్యలు భజనగా అనిపిస్తుందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు ప్రచారం కోసం చేసే ఆర్భాటం వల్ల గత పుష్కరాల్లో 29 మంది చనిపోయిన ఘటనను మర్చిపోవద్దన్నారు. కృష్ణ వరదలలో ప్రజలను అప్రమత్తం చేసి, సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ఎన్నికల ముందు విశాఖపట్నంలో పట్టుబడ్డ కొకైన్ ఎవరిది అన్నది ఇంతవరకు తేల్చకపోవడం వెనుక మర్మం ఏమిటని ప్రశ్నించారు. ఈ అంశాలన్నింటిని ఏమార్చేందుకు నెయ్యి కల్తీ అంశాన్ని తెరపైకి తెచ్చారని ఆరోపించారు. ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు దళితుల పట్ల వ్యహరించిన తీరు అతని అహంభావాన్ని తెలియజేస్తుందన్నారు. క్రైస్తవ పేర్లు పెట్టుకున్న ఎస్సీల సర్టిఫికెట్‌లు రద్దుచేస్తామని బెదిరిస్తున్నారని, దళితులు ఈయన్ను అడిగి పేర్లు పెట్టుకోవాలా అని మండిపడ్డారు. కొవ్వూరు, ద్వారపూడిలో సైతం దళితులపై దాడులకు పాల్పడ్డారని, చంద్రబాబు ప్రభుత్వంలో దళితులపై దాడులు ఎక్కువయ్యాయని ఆరోపించారు. ఈ దాడులు వెనుక ఏదో కుట్ర దాగి ఉందన్నారు. తమ ప్రభుత్వం కక్షసాధింపులకు పాల్పడదని పైకి చెప్పినా దళితులపై కక్షసాధింపుగా పాలన సాగుతుందని ఆరోపించారు. పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రాయశ్చిత్త దీక్షను తప్పుపట్టారు.

# ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్ల ద్వారా సామాజిక న్యాయం

- ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల కల్పించాలి
- పరిశ్రమల యాజమాన్యం రిజర్వేషన్లను అమలు చెయ్యాలి
- సోషలిస్ట్ జనత కాంగ్రెస్ కూటమి జాతీయ అధ్యక్షులు ఎల్.జైబాబు
- రాష్ట్ర అధ్యక్షులు జి అప్పలరాజు




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని సోషలిస్ట్ జనతా కాంగ్రెస్ కూటమి జాతీయ అధ్యక్షులు ఎల్. జైబాబు డిమాండ్ చేశారు. సోమవారం రాజమహేంద్రవరం అంబేద్కర్ భవనం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో ఎక్కడాలేని ఒక సామాజిక రుగ్మత భారతదేశంలో ఉంది, అది కులం అని పేర్కొన్నారు. వేల సంవత్సరాల నుండి దళిత, గిరిజన వెనుకబడిన కులాలకు చెందిన ప్రజలు మైనార్టీలు మరికొన్ని కులాలు దోపిడికి, కుల అణిచివేతలకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అంటరానివారంటూ, చదువు, జ్ఞానం వారికి అందకూడదంటు నిర్ణయాలు జరిగాయని తెలిపారు.సంపద, భూమి, ఓటుహక్కు ఉండకూడదని శాసనాలు చేశారని అన్నారు. దీనివలన దళిత, గిరిజ వెనుకబడిన కులాల ప్రజానీకం, సామాజిక నిర్మాణంలో భాగం కాకుండా కులపీడనకు గురయ్యారని వివరించారు. అణచివేయబడ్డ కులాల ప్రజలు, అధిపత్య కులాల ప్రజలతో సమానంగా అభివృద్ధి చెందాలని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగంలో రిజర్వేషన్లు పొందుపరిచారని తెలిపారు. సమాన నిష్పత్తి లేకుండా వేల సంవత్సరాల నుండి జరిగిన "చారిత్రక తప్పిదాన్ని" రిజర్వేషన్లు- సమానత్వం అమలు చేయటంద్వారా సరిచేయాలన్నారు. సమాజంలో సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో సమానత్వం (సోషలిజం) రానంతకాలం, కుల వివక్ష ఉన్నంతకాలం రిజర్వేషన్లు కొనసాగించాల్చిందేనని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు గోరింత అప్పలరాజు మాట్లాడుతూ ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లను అమలు చేయడానికి దేశంలోని బడా ప్రైవేటు కార్పోరేట్ సంస్థలు, పెట్టుబడి దారులు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. మేము మా సొంత డబ్బును పెట్టుబడిగా పెట్టి పరిశ్రమలను, సంస్థలను ఏర్పాటు చేసుకుంటున్నాం. కాబట్టి మా సంస్థల్లో ఉద్యోగనియామాకాల విషయంలో రిజర్వేషన్లను అమలు చేయలేం, మా ఇష్ట ప్రకారమే నియమాకాలు చేపడతాం అని వాదిస్తున్నారని అన్నారు. దేశంలోని ఏ ప్రైవేటు కంపెనీ లేదా సంస్థ 100 శాతం సొంత పెట్టుబడితో పరిశ్రమలను ఏర్పాటు చేయడం లేదని అన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్న సమయంలో పెద్ద ఎత్తున ప్రభుత్వం నుండి సహాయాన్ని పొందుతున్నారని తెలిపారు. భూమి, నీరు, రోడ్లు, విద్యుత్ సహజవనరులను పారిశ్రామిక అభివృద్ధి పేరుతో అతిచౌకగా కొట్టేస్తున్నారని వివరించారు. ప్రభుత్వం నుంచి రాయితీలు పొందుతున్న ప్రైవేట్ పారిశ్రామికవేత్తలు రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఎస్సీ సెల్ చైర్మన్ ఖండవల్లి లక్ష్మీ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ రిజర్వేషన్లపై శాంతి చర్చలకు పిలుపునిచ్చిన విధానాన్ని తీవ్రంగా ఖండించారు.ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారా సామాజిక అసమానతలు తొలగిపోతాయని అన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి,రాజకీయంగా వెనుకబడిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు కల్పించడం ద్వారా మాత్రమే సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. ఏపీ జెఏసి సంఘాల కన్వీనర్ జే.టి రామారావు మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. పారిశ్రామికంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు భూమి టాక్స్ బ్యాంకులో లోను ఇస్తుందని అన్నారు. ప్రభుత్వం నుంచి లబ్ధి పొందుతున్న ప్రైవేట్ పరిశ్రమల యాజమాన్యం ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్రలో అరబిందో కంపెనీ కొన్ని కులాల వారికి మాత్రమే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని ఆరోపించారు ఈ విధానం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో జి.లక్ష్మణరావు, జి. భాను ప్రకాష్ ,సిర్రా లక్ష్మి ,బుట్టా దేవి, గోరింత సుధాకర్,ఎస్కె భజాని, జే. వెంకటేశ్వరరావు, కే. రాము తదితరులు పాల్గొన్నారు.

## లడ్డూ వివాదంపై సిబిఐ విచారణ జరిపించాల్సిందే

- నిజానిజాలు తేల్చి దోషులను కఠినంగా శిక్షంచాలి
- కాంగ్రెస్ నిరాహార దీక్ష ముగింపులో విశ్వేశ్వరరెడ్డి, బాలేపల్లి మురళీధర్, పట్నాల శ్రీనివాస్ డిమాండ్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి,బాలేపల్లి మురళీధర్ ఆధ్వర్యంలో చేసిన నిరసన దీక్ష ముగిసింది.నిరాహార దీక్షను హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్నాల శ్రీనివాస్ నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. కాంగ్రెస్ నగర అధ్యక్షులు బాలేపల్లి మురళీధర్, పిసిసి కార్యదర్శులు బెజవాడ రంగా, అబ్దుల్లా షరీఫ్,జిల్లా మహిళా అధ్యక్షురాలు మోతా శారద,కాంగ్రెస్ నాయకులు చింతాడ వెంకటేశ్వర రావు, వేపకాయల బాబ్జీ,నల్లా వీరాజు,కిషోర్ జైన్, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ కోట్లాదిమంది హిందువుల ఆరాధ్య దైవమైన తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంపై కేంద్ర ప్రభుత్వ సంస్థ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ సి.బి.ఐ. విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ, పి.సి.సి. అధ్యక్షురాలు షర్మిలారెడ్డి పిలుపుమేరకు మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరాహార దీక్ష చేశామని చెప్పారు. సిడబ్ల్యూసి సభ్యులు గిడుగు రుద్రరాజు, పలువురు ప్రముఖులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు వచ్చి సంఘీభావం తెలిపారని ఆయన పేర్కొంటూ వారికీ ధన్యవాదాలు తెలిపారు. యానిమల్ ఫ్యాట్, చేపనూనె వంటివి కలిశాయని సీఎం చంద్రబాబు, టిటిడి ఈవో శ్యామలరావు చెప్పినందున దీనిపై సిబిఐ విచారణ జరిపించి, మూడు నెలల్లోనే నిజం నిగ్గు తేల్చి, దోషులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.బాలేపల్లి మురళీధర్ మాట్లాడుతూ దేశంలో ఎంతోమంది విశ్వసించే తిరుపతి లడ్డూపై వచ్చిన అభియోగాలపై తక్షణం సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేసారు. విచారణ జరిపిస్తే, తప్పు జరిగిందా లేదా అనేది తేలుతుందన్నారు. మతాలపై, పుణ్యాక్షత్రాలపై రాజకీయ నీడ పడడం అంత మంచిది కాదన్నారు. టిటిడిలో లడ్డూ వివాదంపై నిజం నిగ్గు తేల్చాలని కాంగ్రెస్ పార్టీ కోరుతోందన్నారు. అందుకోసమే దీక్ష చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు.

### కారెం శివాజీని కలిసిన మాల మహానాడు నేతలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మాలమహానాడు మాజీ అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ కారెం శివాజీని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఆయన నివాసంలో మాల మహానాడు నాయకులు ఉల్లం రవి, గారా త్రినాథ్, గారా అప్పారావు,నేతల కిషోర్, గుటాల మూర్తి,అబ్బాస్, కాకర్ల రామారావు,బుజ్జి, తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు, తదనంతర పరిణామాలపై చర్చించారు.అలాగే దళితులు ఎదుర్కొంటున్న పలు అంశాలపై, సమస్యలపై కూడా చర్చించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ ప్రస్తుతానికి రాజకీయాల కు దూరంగా ఉన్నప్పటికీ రాబోయే రోజుల్లో మళ్ళీ చురుగ్గా పాల్గొనడంతో పాటు పలు సమస్యలపై అవసరమైతే ఉద్యమాని కి కార్యాచరణ రూపొందించుకుందా మని సూచించారు.

## బలమైన కుల నిర్మూలన సంస్కరణాలు పూలే కృషి

- పూలే స్థాపించిన సత్యశోధక సమాజ152 వ ఆవిర్భావ దినం
- విద్యాకాషాయి కరణ కార్పోరేటీకరణ
- ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుదాం,
- విదేశీ విశ్వవిద్యాలయలను రద్దు చెయ్యాలి
- పిడిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్ కుమార్




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే స్థాపించిన సత్య శోదక్ సమాజ్ 152 వ ఆవిర్భావ దినం సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు నాయకులు పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఎస్.కిరణ్ కుమార్ పిడిఎస్ యు నాయకులు భాను, దినేష్ తదితరులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించా రు.ఎస్.కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలోని విధంగా మన దేశంలో అమానవీయ, దుర్మార్గ కుల వ్యవస్థ ఏర్పడి మూడు వేల సంవత్సరాలకు పైగా కొనసాగుతూ ఉన్నదని, మనదేశంలో ప్రజలు వర్గం, జాతి, మతంతో పాటు సాంఘికంగా కులాల ప్రతిపాదికపై కూడా విభజించబడి ఉన్నారని, హిందూ మతం కుల వ్యవస్థకు పునాదిగా ఉన్నదని అయితే తర్వాత క్రమంలో క్రైస్తవ, మహమ్మదీయ ,సిక్కు మతాల్లో కూడా కులాలు ఏర్పడ్డాయని,పుట్టిన బిడ్డ దగ్గర నుండి చనిపోయే వరకు కులం, మతం ప్రసక్తి సమాజంలో వస్తూనే ఉన్నదని, భారత సమాజం వర్ణ వ్యవస్థ నుండి కులాలుగా,ఉప కులాలుగా చీలిపోయిందని,ఇది దేశంలో ప్రజాస్వామ్యానికి, లౌకిక విలువలకు విఘాతం కలిగిస్తుందని అన్నారు.ఈ వర్ణ వ్యవస్థకు వ్యతిరేకంగా చార్వాకుల దగ్గర నుండి బుద్ధుడు, మహాత్మ జ్యోతిరావు,పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,పెరియార్, నారాయణ గురు వంటి మహనీయులు తమ జీవితాంతం కృషి చేశారు అన్నారు. మధ్య యుగాల కాలంలో కుల వ్యతిరేక ఉద్యమం భక్తి ఉద్యమం పేరుతో కొనసాగిందని, రామానుజుడు, రామనందుడు, తుకారం, బసవేశ్వరుడు,కబీరు, జ్ఞానేశ్వర, ఆంధ్రప్రదేశ్లో బ్రహ్మనాయుడు, వేమన, పోతులూరి వీరబ్రహ్మం వంటి వారు కులాలను, కుల వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకిస్తూ ప్రచారం నిర్వహించారు అన్నారు. తలలో నుండి బ్రాహ్మణులు, భుజాల నుండి క్షత్రియులు,తొడల నుండి వైశ్యులు పాదాల నుండి శూద్రులు పుట్టారని మనువు అశాస్త్రీయ వర్ణ విభజన చేశారని ధ్వంసం ఎత్తారు. శూద్రులకు మరియు నాలుగు వర్ణాలలోని స్త్రీలకు విద్యను నిరాకరించబడిందని, శూద్రులు వేదం వింటే చెవుల్లో సీసం పోయాలని, చదివితే నాలుకను,తాగితే వారి చేతులను నరికేవేయాలని, విజ్ఞానేశ్వరీయంలో రాశారు.మహాత్మ జ్యోతిరావు పూలే,సావిత్రి పూలేలు 1873 సెప్టెంబర్ 24న సత్యశోదక్ సమాజ్ స్థాపించి బలమైన కుల నిర్మూలన సంస్కరణాలు ప్రారంభించారు.నేడు దేశంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, రిజర్వేషన్లు రద్దు చేయడానికి కుట్ర చేస్తుంది.దేశంలో నేడు కుల జనగణన నిర్వహించి ఏ కులంలో ఎంతమంది పేదలు ఉన్నారు.వారి దగ్గర ఎంతెంత ఆదాయం ఉందో ప్రభుత్వాలు తెలియజేయాలని అన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని, ఎస్సీ,ఎస్టీ, బీసీ వర్గాలకు రద్దుచేసిన సంక్షేమ పథకాలు తక్షణమే అమలు చేయాలని అన్నారు. ఈ నెల 24వ తేదీ నుంచి 30 వరకు కులనిర్మూలన చైతన్య సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు దినేష్, సాయికుమార్, విక్రమ్ సతేష్, రోహిత్,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో సామాజిక సేవా దృక్పథం పెంపొందించడమే
## ఎన్ఎస్ఎస్ లక్ష్యం : డాక్టర్ డి.సునీత..ప్రిన్సిపాల్

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలేశ్వరంప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జాతీయ సేవా పథకం దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. సునీత అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సేవాభావం, క్రమశిక్షణ, సమాజంపై అవగాహన కలిగి ఉండాలని తమ కళాశాలతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ప్రజలను సమాజ సేవ పట్ల మరియు అనేక సామాజక విషయాలలో చైతన్యపరచడంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేసే కృషి వెలకట్టలేనిదని, సమాజసేవ తమ సేవగా భావించే భావజాలం విద్యార్థి దశ నుంచే అలవాటు చేయడం ద్వారా దేశాభివృద్ధికి పునాదులు వేసినట్లు అవుతుందని. పట్టణాల్లోనూ విద్యార్థులకు గ్రామీణ జీవితానికి పరిచయం చేయడంలో ఎన్ఎస్ఎస్ దోహదపడుతుందని తద్వారా దేశాభివృద్ధికి అభ్యున్నతికి విద్యార్థిలోకం దగ్గరవుతుందని, ప్రతిఫలం ఆశించకుండా సమాజ సేవలో నిమగ్నమైన ప్రతి వాలంటీర్కు ధన్యవాదాలు తెలుపుతూ ఇటువంటి గుణం కలిగే విద్యార్థుల తమ కళాశాలలో ఉండటం చాలా సంతోషదాయకమని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డి. చెన్నారావు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అన్నట్లు ప్రతి విద్యార్థి సేవాగుణం కలిగి ఉన్నప్పుడు సమాజంలో నేరాలు తగ్గుతాయని సేవాగుణం ప్రతి మనిషికి ఆభరణం వంటిదని అటువంటి ఆభరణాలు ధరించే విద్యార్థులు కళాశాలలో అనేకమంది ఉండటం చాలా సంతోషదాయకమని కొనియాడారు. నేడు నీవు చేసే సేవ రేపటి సమాజాభివృద్ధిలో ఒక ప్రధాన భాగమని గుర్తెరిగి నడవాలని కోరారు. ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రయాగమూర్తి ప్రగడ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ 1969 సంవత్సరంలో గాంధీ శత జయంతిని పురస్కరించుకుని భారత ప్రభుత్వ యువజన మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని అప్పట్లో 37 విశ్వవిద్యాలయాల్లో సుమారు




40,000 మంది ఒలంటీర్లతో ప్రారంభమై నేడు 657 విశ్వవిద్యాలయాల్లో సుమారు 7.5 కోట్ల వాలంటీర్లు సేవలందిస్తున్నారని అందులో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏలేశ్వరం నందు 2023- 2024 విద్యా సంవత్సరంలో 39 కార్యక్రమాలు నిర్వహించామని ఇందులో ముఖ్యంగా వృద్ధులకు వస్త్ర దానము, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాల ఉచిత సరఫరా, పండ్లు మరియు భోజన సరఫరా, స్వచ్ఛభారత్, అంటువ్యాధుల వల్ల వచ్చే అరిష్టాలను అరికట్టే విధానాలను ప్రచారం చేయడం, ఆరోగ్య సూత్రాల ప్రచారము, భయంకరమైన వ్యాధులపై చైతన్యపరచడం, ప్లాస్టిక్ నివారణ, పర్యావరణ పరిరక్షణ పై ర్యాలీలు, చెట్లు నాటడం మొదలైన కార్యక్రమాలు నిర్వహించామని వార్షిక రిపోర్టులో ద్వారా తెలియపరిచారు. తదుపరి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు కళాశాల స్థాయిలో ఉత్తమ సేవలు అందించిన ఆరుగురు విద్యార్థులు గొంప శ్రీరాం ప్రసాద్, బల్లా శ్రీను, ఎర్రవీర మణికంఠ, కాసా పరిమళ, జొన్నాడ దుర్గాభవాని, దంకాడ సత్యనారాయణ లకు ఉత్తమ సేవా వాలంటీర్ అవార్డులను ప్రిన్సిపల్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కె.వెంకటేశ్వరరావు, వి.రామారావు, కే,సురేష్, బి.వీరభద్రరావు. డాక్టర్ ఎస్ కే మదీనా, వివిఎస్ ప్రసాద్, శ్రీలక్ష్మి, కే బంగార్రాజు. కుమారి మేరీ రోజులిన, పుష్ప, సతీష్, అధ్యాపకేతర సిబ్బంది సత్యనారాయణ, ధర్మరాజు, దివ్య, రామలక్ష్మి, కళావతి. పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా పొలం పిలుస్తోంది కార్యక్రమం ప్రారంభం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా పొలం పిలుస్తోంది కార్యక్రమం మొదలైంది. ప్రతి మంగళ బుధవారంలో రోజుకి రెండు గ్రామాలు చొప్పున ఈ కార్యక్రమము జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి వివరించారు. ఇనుగంటివారి పేట, కూనవరం గ్రామాలలో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.సూర్య రమేష్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు ఎలా సాధించాలో వివరించారు. ప్రస్తుత వాతావరణ మార్పు వల్ల వరిలో వచ్చిన ఆకు ఎండు తెగులు నివారణ చర్యలను యాజమాన్య పద్ధతులను వివరించారు. ప్రకృతి వ్యవసాయం పురుగుమందుల పిచికారిలో డ్రోన్ల ప్రాముఖ్యత వివరించారు. ఎరువుల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం రాయితీపై స్ప్రేయర్స్, టార్పలిన్స్ ఇవ్వడం జరిగింది.

## సిరిపురంలో పొలం బడి పిలుస్తోంది




**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామం నందు మండల వ్యవసాయ మరియు అనుబంధ రంగాల ఆధ్వర్యంలో ,పొలం పిలుస్తోంది, కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి బి జ్యోతి మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ఈ వ్యవసాయ విస్తరణ కార్యక్రమం ఎంతగానో రైతులకు ఉపయోగ పడుతుంది అని తెలిపారు. కొత్త కొత్త మెళకువలు తెలిపి మరింత అభివృద్ధి పథంలోకి రైతాంగాన్ని తీసుకు వెళ్ళడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి(బుజ్జి) మాట్లాడుతూ మండలంలోని వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు అందరూ కూడా నెలలో ఒకరోజు రైతులకు చేరువై రైతులను సాంకేతిక పరంగా, శాస్త్రీయ పరంగా చైతన్యవంతులుగా చేయడం జరుగుతుంది అని తెలిపారు. అన్ని రంగాల అధికారులు ప్రస్తుతం అమలులో ఉన్న పథకాల గూర్చి రైతులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పీతల నూకరాజు , మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) మండల టి డి పి ఇంచార్జ్ సూతి బూరయ్య ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు సాదే లోవరాజు, జిల్లా వనరుల కేంద్రం ఏవో,సంజీవ్ కుమార్, ఉద్యానవన అధికారి డి.వల్లి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ఎస్. వరలక్ష్మి, మార్కెటింగ్ డిపార్ట్మెంట్ సెక్రటరీ విజయకుమార్, సూపరింటెండెంట్ రాంబాబు ఎఫ్ పి ఓ, సీఈవో, సురేఖ, గ్రామ టిడిపి నాయకులు శ్రీ బచ్చల శివ, ఎక్స్ ఎంపీటీసీ సంగన ప్రభూజీ, వనుం శ్రీను, ధనేకుల అదృష్ట దీపుడు, చిలకమర్తి ఆదినారాయణ , కాకర జార్జ్, బీజేపీ నాయకులు వెలుగూరి హరేరామ, వార్డు మెంబర్ చిక్కాల నాని, పొలంబడి కొలాబరేటర్ గోగుల లక్ష్మినారాయణ గ్రామ కార్యదర్శి ఎం వి ఆర్ ఆర్ వర్మ ,గ్రామ రెవెన్యూ అధికారి సిహెచ్.నాగేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు బి.మణికంఠ, వెటర్నరీ అసిస్టెంట్ కె.అనిత రోధ్,గ్రామ పెద్దలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు అధిక మొత్తంలో గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## పంట పొలాల్లో ఎలుకలు నివారణకు మందులు పంపిణీ

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశు మ్ఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ రాజా సూచనల మేరకు ప్రత్తిపాడు మండలం చినశంకర్ల పూడి గ్రామంలో గ్రామపంచాయతీ ఆఫీస్ ఆవరణలో రైతులకు పంట పొలాలలో ఎలుకల నివారణకు వ్యవసాయ శాఖ వారి ద్వారా ఎలుకల మందు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం అయినది.ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు తెలుగుదేశం సీరియల్ నాయకులు మిరియాల శ్రీను, బద్దేటి శ్రీను, చెనుబోయిన నాగేశ్వరరావు, మహేంద్ర హరిబాబు, మిరియాల కృష్ణ, 5వ వార్డ్ సభ్యులు కర్రి రామ దుర్గ, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ సచివాలయం సిబ్బంది, చినశంకర్లపూడి గ్రామ తెలుగుదేశం నాయకులు, అభిమానులు, బిజెపి, జనసేన కూటమి సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## దళిత ఉద్యోగి డాక్టర్ను అవమానించిన
# వారిపై చర్యలు తీసుకోవాలి



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ ఉమామహేశ్వరరావు కొట్టి దుర్భాషలతో అవమానించిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ను, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీ ని చింపి అవమానించిన ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజును అరెస్టు చేసి పార్టీల నుండి సస్పెండ్ చేయాలంటూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, దళిత మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం ఏలేశ్వరం మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి స్థానిక తాసిల్దార్%ఎ% కు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు గునిపూడి కొండబాబు, వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా సెక్రెటరీ నూకతాటి సతీష్ కుమార్, తొర్లపాటి బాబులు, బత్తెన శ్రీనివాసులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీ ఓ గుడికి అడ్డు వచ్చిందంటూ ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు ఫ్లెక్సీ ని చింపడం అమానుషం అన్నారు. గతం నుండి ఉండి ఎమ్మెల్యే దళిత వ్యతిరేకని ఎలక్షన్లలో ఓట్లకు కావలసిన దళితులను ఎలక్షన్ల అనంతరం చూస్తుంటారని అన్నారు. ఇదే కోవలో రంగరాయ మెడికల్ కాలేజ్ స్పోర్ట్స్ వైస్ చైర్మన్ ఉమామహేశ్వరావును దుర్భాషలాడి, కొట్టి భయానక వాతావరణంలో సృష్టించిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతా నానాజీని అరెస్టు చేసి వారి పార్టీల నుండి సస్పెండ్ చేయాలంటూ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వసంత యెహెూవాను, వాసా లాజర్, గుండిబిల్లి చక్రం, పేకల జాను, కొవ్వులు రాజశేఖర్, చింతల రాంబాబు, బర్రె విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సమ ధర్మాన్ని ఎలుగెత్తి చాటడమే సత్యశోధక్ సమాజ్ ఉద్యమం

**- 152వ సత్యశోధక్ సమాజ్ ఆవిర్భావ దినోత్సవం**

**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** మంగళవారం రాజమహేంద్రవరం రూరల్ వెంకటగిరి కొండ, బొమ్మూరు ఐ.ఎఫ్.టి.యు కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే స్థాపించిన 152వ సత్యశోధక్ సమాజ్ ఆవిర్భావ దినం పి.ఓ.డబ్ల్యు నాయకులు కోసూరి వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నాయకులు ఆకుల వెంకటరమణ మాట్లాడుతూ వర్ణ వ్యవస్థ ఉక్కు పిడికిట నలిగి అజ్ఞాన అంధకారములో నలిగిపోతున్న శూద్ర,బహుజనులను జాగృతం చేసి సమ ధర్మాన్ని ఎలుగెత్తి చాటడమే సత్య శోధక్ సమాజ్ ముఖ్య ఉద్దేశం అన్నారు.1873 సెప్టెంబర్ 24 మహాత్మ జ్యోతిరావు పూలే,స్థాపించిన సత్యశోధక్ సమాజ్ అంటరాని తనాన్ని, బ్రాహ్మణ ఆధిపత్యానికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం అన్నారు. బ్రాహ్మణులు భూదేవుళ్ళుగా ప్రకటించుకొని గ్రామాల్లో శూద్రు, బహుజన రైతులను అనేక ఆచార, సాంప్రదాయాలు పేరుమీద బ్రాహ్మణ మత సాంప్రదాయాలను అడ్డం గా పెట్టుకొని విపరీతంగా దోపిడీ చేసేవారు, అటు వంటి పరిస్థితుల్లో పూలే సత్యశోధక్ సమాజ్ ముఖ్య ఉద్దేశం బ్రాహ్మణుల దోపిడీపై తిరుగుబాటు చేసింది,అలాగే అన్ని కులాలలో మహిళను విద్యా వంతులుగా చేయడము,మూఢ ఆచారాలకు వ్యతిరేకంగా వడ్డీ వ్యాపారులు ప్రజలను ఎన్ని విధాలుగా మోసం చేస్తున్నారని సత్యశోధకు సమాజ్ బృందాలుగా ఏర్పడి తన ఆట పాటలతో, నాటకాలు,పుస్తకాలు, కరపత్రముల ద్వారా ప్రచారం చేయడం ప్రధానంగా సత్య సాధక సమాజ్ రైతాంగంలో సంబంధాలు ఏర్పరచుకుంది బ్రాహ్మణ పురోహితులు చేసే పెళ్లి తంతు తిరస్కరించడం పెళ్లి మొదలగు శుభకార్యాలకు, మరణాంతరం కర్మ కాండలకు అట్టహాసము,ఎక్కువ ఖర్చు లేకుండా చేయడము శ్రామిక సంస్కృతిని మన్నిస్తూ అందులో మతపరమైన అంశాలను వీలైనంత వరకు తగ్గిస్తూ మూఢవిశ్వాసాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరచడం. మంగలి కులస్తుల్ని ఆర్గనైజింగ్ చేసి బ్రాహ్మణ కులంలో విధవలకు గుండ్లు గీయించడం కట్టడి చేసింది. అంటరాని వారికోసం స్త్రీల కోసం పాఠశాలలు అనాథ




స్త్రీల కోసం ఆశ్రమాలు ప్రారంభించడం అంటరాని వారికి మంచినీటి బావులు అందుబాటులోకి తేవడం మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేశారన్నారు జ్యోతిబాపూలే గొప్ప సామాజిక విప్లవకారుడు అన్నారు.1851లో దేశంలో మొదటిసారిగా ఆడపిల్లల పాఠశాలను ఏర్పాటు చేశారు. అందులో ఆయన భార్య సావిత్రిబాయి పూలే ఉపాధ్యాయురాలుగా చిన్ననాటినే పిల్లాడిన సావిత్రిబాయి ఆయన కృషికి అడుగడుగునా చివరి వరకు బాసటగా నిలిచారన్నారు. నేటి పాలకులు పూలే, పెరియర్, అంబేద్కర్ కృషిని ముందుకు సాగనీయడం లేదన్నారు,పాలకవర్గ పార్టీలన్నీ సామాజిక మార్పు అడ్డుకుంటున్నాయి దళిత బహుజనులను శ్రమ దోపిడీకి గురి చేస్తూ కుల వివక్షత అంటరానితనాన్ని ప్రోత్సహిస్తున్నాయి అన్నారు దళితులకు ఆదివాసీలకు న్యాయం చేయమని కోరుతూ సాగిస్తున్న ఉద్యమాలకు తీవ్ర నిర్బంధం గురి చేస్తుందన్నారు. భారతదేశంలో అన్ని కులాల్లో పేదలు ఉన్నారన్నారు పారు శ్రమ దోపిడీకి హార్దిక దోపిడికి గురవుతూనే ఉన్నారు వీరంతా తమ కోసమే కాకుండా తమపై సాగుతున్న దోపిడీకి సాంఘిక వివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ సతీష్,కే వెంకటలక్ష్మి,ఆకుల హైమావతి, వాసంశెట్టి భద్రం,వాసంశెట్టి సతీష్,కే అప్పలరాజు,షేక్ అనూష,సిహెచ్ కృష్ణారావు,దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతను
# జీవన విధానంగా మార్చుకోవాలి

**- గైట్‌లో స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞ**




**రాజానగరం, విశ్వంవాయిస్ న్యూస్:** గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (గైట్) కళాశాలలోలో ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.జయానంద కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వచ్ఛతను జీవన విధానంగా మార్చుకోవాలని కోరారు. పూజ్యబాపూజీ వారసులుగా మనమంతా మన ఇంటి పరిసరాలను తద్వారా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కంకణ బద్ధులై పనిచేద్దామని అన్నారు. పరిసరాల పరిశుభ్రత పై తమ ఇంటి పరిసరాలలో గల ప్రజలను చైతన్యవంతులను చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఈ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని తద్వారా దీనిని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం కళాశాల ప్రాంతంలోని ప్లాస్టిక్ వ్యర్థాలను ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు తొలగించి శుభ్రపరిచారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.వి.ఎస్.ఎన్ మూర్తి,వ్యాయామ విద్య విభాగం అధ్యాపకుడు డాక్టర్ సి.ఎం.హెన్రీ, ఎన్.ఎస్.ఎస్. పి.ఓ.బి. శ్రీనివాస్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించాలి..

**జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు**

**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం గూడాల గ్రామంలో సర్పంచ్ దాకారపు చిరంజీవి రావు అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి జిల్లా వ్యవసాయ అధికారి వి బోసు బాబు మాట్లాడుతూ రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచార పరిజ్ఞానాన్ని చేరవేయడం,వ్యవసాయ అనుబంధ శాఖల పథకాలపై అవగాహన కల్పించడం, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే దిశగా రైతులను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. రైతులందరూ వరి పంటలో సస్యరక్షణ కొరకు డ్రోన్ లు ఉపయోగించాలని కోరారు. డ్రోన్ లు ఉపయోగించడం వలన సమయం ఆదా చేయుట మరియు ఖర్చులను తగ్గించుకోవచ్చని సూచించారు. రైతులంద రూ ప్రకృతి వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని తెలియజేశారు. జిల్లావ్యాప్తంగా 1,57,900 ఎకరాల్లో వరి సాగు జరగగా, 1,56,446 ఎకరాల్లో ఈ పంట నమోదు పూర్తయింది, అందులో 1,32,900 ఎకరాలకు రైతుల ఈకే వై సి పూర్తయినట్టు తెలియజేశారు. పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ మినీ గోకులం షెడ్ లు




కట్టుకోవడానికి పథకం అమలులో ఉంది అన్నారు,కావున రైతులు సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎన్ వి సత్యనారాయణ, మత్స్యశాఖ అభివృద్ధి అధికారిని అశ్విని సత్య, ఉప సర్పంచ్ పోలిశెట్టి వెంకటేశ్వరరావు, గ్రామ కమిటీ సభ్యులు పంపి రెడ్డి కాశి, పంచాయతీ కార్యదర్శి రెడ్డి శిరీష, వ్యవసాయ విస్తరణ అధికారి శివ మోహన్, గ్రామ వ్యవసాయ సహాయకులు రంజిత్ స్వామి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది హేమలత, పాటి సింహాద్రి, రైతులు పోలిశెట్టి భాస్కరరావు, పోలిశెట్టి కృష్ణ సాయి, బొలిశెట్టి వెంకటేశ్వరరావు, మట్టపర్తి సత్య నారాయణ, మేడిది పద్మనాభం మొదలగు వారు పాల్గొన్నారు.

# రాయవరంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**రాయవరం మండలం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాయవరం గ్రామ స్థానిక రైతు సేవ కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి కే ప్రభాకర్.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రమళ్ళ రామకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఇరువురు వరి సాగులో తక్కువ పెట్టుబడులతో ఎక్కువ దిగుబ డులు సాధించే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఇకపై వారంలో రెండు రోజులు నిర్వహణ ఉంటుందని,వరి సాగులో తక్కువ పెట్టుబడులతో ఎక్కువ దిగుబ డులు సాధించే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలియజేసారు. అందులో భాగంగా వారంలో ప్రతి మంగళ, బుధవారాల్లో రోజుకు రెండు గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించేలా ఆదేశించారని, వ్యవసాయ అనుబంధ శాఖలైన మత్స్య, ఉద్యాన, పట్టు, పరిశ్రమ, సేంద్రియ, మార్కెటింగ్ శాఖల అధికారులు పొలంబాట పట్టే దిశగా ప్రభుత్వం సంకల్పించిందని ఈ సందర్బంగా అన్నారు. ఆధునిక పంటలపై దృష్టి సారించేలా చర్యలు చేపట్టడంతో పాటుగా సంబంధిత వ్యవసాయ శాస్త్రవేత్తలు అన్నదాతలను కలిసి సాగు కష్టాలు తెలుసుకుని నూతన దిగుబడులపై అవగాహన కల్పిస్తారు. ఖరీఫ్,రబీ సాగుల్లో నాలుగు నెలల వం తున పొలం పిలుస్తోంది నిర్వహించేలా అధికారులు ప్రణాళిక రూపొందించారని వివరించారు.అధికారులు రైతు వద్దకు వెళ్లి పంట పరిశీలనతో పాటు లోపాలు గుర్తిస్తారు.ఈ వివరాలు రాష్ట్రస్థాయి అధికారులు పరిశీలించనున్నారని తెలియజేసారు.పంట దిగుబడి తగ్గడానికి కారణాలు తెలుసు కోవడం,సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించి భూసారం పెంచేలా సూచనలు చేయడం, భూసార కార్డుల పంపిణీ, తుంపర,బిందు సేద్యం పథకం దిశగా ప్రోత్స హించడం చేస్తారు.కౌలు రైతులకు గుర్తింపు కార్డుల జారీ,రైతు మిత్ర సంఘాల ఏర్పాటు,వ్యవసాయ సంఘాల ద్వారా రుణాలు మంజూరు,ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడం, రసాయన ఎరువుల వినియోగం తగ్గించేలా అవగాహన కల్పించనున్నారు. వ్యవసాయ రంగానికి అనుబంధంగా ఉన్న 14 శాఖల సేవలు వినియోగించుకోవాలని ప్రభుత్వం మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను అందులో వినియోగించుకుని అధిక దిగుబడులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ నుండి సతీష్, రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులు మణికంఠ,రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మంత్రి సుభాష్ మంచి మనసు





**రామచంద్రపురం మండలం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం పట్టణం పెద్ద వంతెన దగ్గర వెల్ల రోడ్డు చెట్టు కింద సిమెంట్ తూరలో నివాసం ఉంటున్న కుటుంబం తెలుసుకుని చలించిపోయి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ వాసంశెట్టి సుభాష్. వెంటనే వారి వద్దకు వెళ్లి స్థితిగతులను చూసి వెంటనే వారికి టిడ్కో అపార్ట్మెంట్లో గృహాన్ని కేటాయిస్తానని తక్షణ ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలను ఇచ్చి వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు.

## భారతీయ క్రీడాకారులు
# విదేశీ పోటీల్లోనూ రాణించాలి

**- ప్రత్తిపాడు స్కూలు గేమ్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే**
**- క్రీడా ఏర్పాట్లపై అసంతృప్తి ప్రకటించిన ఎమ్మెల్యే**
**- ఎక్కడో క్రీడలను ఇక్కడకు హడావిడిగా మార్చారట..!**



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారతీయ గ్రామీణ ప్రాంతాల్లోని యువ క్రీడాకారులు, క్రీడాకారిణులు విదేశీ యువ క్రీడాకారులతో ఆయా క్రీడా పోటీల్లో తలపడి తమ ప్రతిభను నిరూపించుకునే స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆకాంక్షించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడి జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని క్రీడా మైదానంలో స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి అండర్ -14 మరియు 17 ఆటల పోటీలను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మంగళవారం ఉదయం ప్రారంభించారు. ప్రారంభ ఉత్సవానికి హాజరైన ఎమ్మెల్యేకు స్కూల్ గేమ్స్ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలనం చేసి, రిబ్బన్ కత్తిరించి, జాతీయ, క్రీడా పతాకాలను ఎమ్మెల్యే ఆవిష్కరించి క్రీడా వందనం స్వీకరించారు. శ్వేత శాంతి కపోతాలను గాల్లో ఎగుర వేసారు. యువ క్రీడాకారులు క్రీడా జ్యోతిని ప్రదర్శిస్తూ మార్చ్ ఫాస్ట్ చేసారు. బంతితో సర్వీసు చేసి వాలీ బాల్ ఆటను, ఖోఖో, 800 మీటర్ల పరుగు పందాల పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం కొద్ది సేపు ఆటలను ఎమ్మెల్యే తిలకించారు. అనంతరం ఎమ్మెల్యే సభికులను ఉద్దేశించి చిన్నపాటి సందేశాన్ని ఇచ్చారు. మన భారతీయ యువ క్రీడాకారులు విదేశీ క్రీడాకారులతో పోటీపడి క్రీడల్లో రాణించేలా యువ క్రీడాకారులు ఎదగాలని ఆమె కోరారు. అటువంటి కృషి నిరంతర శిక్షణ ద్వారానే సుసాధ్యం అవుతుందని, గ్రామాల్లో ప్రతిభ గల క్రీడాకారులకు కొదవలేదని, వారిని గుర్తించి, ప్రోత్సహిస్తే దేశం గర్వించదగ్గ ఉత్తమ క్రీడాకారులుగా ఎదుగుతారని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ తన ప్రగాఢ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. రెండు రోజుల పాటు ఏడు క్రీడాంశాల పోటీల్లో ప్రత్తిపాడు నియోజకవర్గంలోని యువతీ, యువకులు వేర్వేరుగా తమ క్రీడా ప్రతిభను నిరూపించుకునేందుకు తలపడే ఈ క్రీడా పోటీల్లో మొదటి రోజు మంగళవారం వర్షం ఆటల పోటీలకు కాసింత ఆటంకం కలిగించి నప్పటికీ ఎట్టకేలకు యువకుల పోటీలు ముగిసాయి. ఇక రెండో రోజైన బుధవారం నియోజకవర్గంలోని యువ క్రీడాకారిణులు ఏడు క్రీడాంశాల్లోనూ తమ ప్రతిభను కనపరచేందుకు వివిధ జట్లుగా తలపడ నున్నారు.

**అరకొర ఏర్పాట్లపై ఎమ్మెల్యే అసంతృప్తి ...**

కత్తిపూడి జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని క్రీడా మైదానంలో నిర్వహించిన ఈ క్రీడా పోటిలో నిర్వహణకు సంబంధించి అరకొర ఏర్పాట్లు చేయడంపై ఎమ్మెల్యే సత్యప్రభ తోపాటు పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పర్వత సురేష్ కూడా తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. అరకొర ఏర్పాట్లు, ప్రోటోకాల్ ఆహ్వానాలు అర్హులకు అందకపోడం, నిర్వహణా లోపాలపై పలు ప్రశ్నలను నిర్వాహకులపై లేవనెత్తారు. ఎక్కడో నిర్వహించాల్సిన ఈ క్రీడా పోటీలను అక్కడ వాయిదా వేయడంతో ఆ నిర్వహణను కాస్తా హఠాత్తుగా కత్తిపూడికి నిర్వాహకులు మార్చారట. క్రీడా ప్రాంగణం బాగుందన్న ఏకైక సానుకూల అంశంతో కత్తిపూడిలో ఈ క్రీడల నిర్వహణకు సోమవారం అప్పటి కప్పుడు నిర్ణయం తీసుకున్నారట. మంగళవారం ఉదయం క్రీడలు ప్రారంభం కావడం... తగు ఏర్పాట్లు చేయడానికి సరిపడు నంత వ్యవధి లేకపోవడంతో కనీసం క్రీడల నిర్వహణ ప్రచార కరపత్రాలను, ఆహ్వాన పత్రికలను కూడా ముద్రించలేదు. ఈ క్రీడల నిర్వహణా తీరుతెన్నులు, ఆవశ్యకతపై ప్రచార మాధ్యమాల్లో సైతం ఏవిధమైన కనీస ముదస్తు ఉచిత ప్రకటన కూడా వెలువరించ లేదు. నేటి ప్రారంభ కార్యక్రమానికి స్థానికంగా ముగ్గురు విలేఖరులకు మాత్రం ఉదయం అప్పటి కప్పుడు ఫోన్ ఆహ్వానం పలికి అయిందని పించారు. ఎమ్మెల్యేకు ఓ ఆహ్వానం పలికితే చాలు... వారి వలన ఎన్.డి.ఏ. శ్రేణులు వాటంతటవే పెద్ద ఎత్తున పోటీ పడుతూ వారి వ్యక్తిగత గుర్తింపు కోసం హాజరు అవుతూ ఉన్నారన్న భావనతో ఇలాంటి ప్రజాహిత బహిరంగ సభలు, కార్యక్రమాలకు అభిమానులు, ఔత్సాహికులు, గ్రామ పెద్దలు, ప్రజలు, మీడియాను ఈ కార్యక్రమాల నిర్వాహకులు ఆహ్వానించడం లేదు. దీంతో కార్యక్రమాల నిర్వహణా తీరు తెన్నులు పలుచనై వాటి హుందాతనాన్ని కాస్తా కోల్పోతూ ఉన్నాయి. ఆహ్వాన సంప్రదాయం నానాటికీ కనుమరుగై పోతోంది. ఈ కార్యక్రమంలో ఎన్.డి.ఏ. శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దీంతో ప్రభుత్వ అధికారిక క్రీడా పోటీల నిర్వహణ కాస్తా రాజకీయ బహిరంగ సభలను మరిపించింది. క్రీడల నిర్వహణకు ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుంది కదా... అప్పుడు ఈ అరకొర ఏర్పాట్లు ఏంటని మీడియా ఈ క్రీడా నిర్వాహక వ్యాయామ ఉపాధ్యాయులను వివరణ కోరితే నియోజకవర్గంలోని మా వ్యాయామ ఉపాధ్యాయులే విరాళాలు వేసుకుని ఈ క్రీడలను నిర్వహిస్తూ ఉన్నామని వివరణ ఇవ్వడం కొసమెరుపు. అంత త్యాగాన్ని ఈ వ్యాయామ ఉపాధ్యాయులే ఎందుకు చేస్తున్నారో లోగుట్టు పెరుమాళ్ళ కెరుక... !?

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం రూరల్ సాకుర్రు గ్రామంలో ప్రతీ ఇంటికి తిరిగి కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించి మరియు కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు ముత్తాబత్తుల రమణ గ్రామ కమిటీ అధ్యక్షులు బండారు వెంకన్న ఎ ఎన్ ఎమ్ బి. కృష్ణవేణి మహిళా పోలీస్ బి. అజిత వెల్ఫేర్ అసిస్టెంట్ పి. ప్రసన్న పొలమూరి వెంకటరామయ్య విప్పర్తి భాస్కర్ పొలమూరి విజయ్ ఈతకోట



రవి సవరపు ప్రకాష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.


# మండల నాయకులు 200 సభ్యత్వములు ఆ పై నాయకులు 400

## బిజెపి నాయకులకు టార్గెట్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** పి గన్నవరం అసెంబ్లీ సభ్యత్వ రివ్యూ సమావేశం జిల్లా సహా సభ్యత్వ ప్రముఖ గని శెట్టి వెంకటేశ్వరరావు అధ్యక్షతన మొసల పల్లి గ్రామంలో గుంటూరి సత్య వర్మ ఇంటి నందు జరిగినది ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి జోనల్ ఇన్చార్జ్ సాగి కాశి విశ్వనాథ రాజు విచ్చేసి సభ్యత్వములను అసెంబ్లీలో వేగవంతం చేయాలని ప్రతి మండల నాయకులు 200 సభ్యత్వములను పూర్తిచేయాలని ఆపై స్థాయి నాయకులు అందరూ 400 సభ్యతములను పూర్తి చేయాలని అన్నారు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న మన ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో మనమందరం సమయం ఇచ్చి పని చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు అయ్యాజీ వేమా జిల్లా ఇన్చార్జ్ పి రామ్మోహన్ రావు జిల్లా సభ్యత్వ ప్రముఖులు పాలూరి సత్యానందం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడబాల సత్యనారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు ఏ వీరభద్ర రావు జిల్లా ఉపాధ్యక్షులు చెరుకూరి గోపాలకృష్ణ మండల అధ్యక్షులు కముజు శ్రీనివాసరావు మెండా ఆదినారాయణ ఎర్రంశెట్టి సాయిబాబు కోకన్వీనర్ తిక్క సత్యనారాయణ విల్ల దొరబాబు అప్పన గణపతి గాడి సత్తిబాబు అడ్డాల వెంకటేశ్వరరావు మండల సభ్యత్వ ప్రముఖులు పవన్ బ్రహ్మాజీ అరుణ్ రాము పాల్గొన్నారు.

# సుఖీభవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం







**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** పాత బస్ స్టాండ్ వద్ద ప్రతీ నెల 4వ మంగళవారం సుఖీభవ చారిట్రబుల్ ట్రస్ట్ అధ్యక్షులు నాగిరెడ్డి వెంకన్న ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. మంగళవారం వైద్య శిబిరం నిర్వహించి, పేదలకు బిపి,షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేశారు.ప్రతీ ఒక్కరూ పోషకాహారం తీసుకొని,వ్యక్తిగత శుభ్రతతో బాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వర రావు సూచనలు చేశారు.ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకూ స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం ద్వారా పరిశుభ్రత పై ప్రజలకు అవగహన కల్పిస్తున్నారని డాక్టర్ చప్పిడి తెలిపారు. ఈకార్యక్రమంలో నేదునూరి శేషగిరి, వాసంశెట్టి వీర వెంకటరమణ,ఈతా ప్రసాద్,గుండుపల్లి రామకృష్ణ,నేదునూరి శ్రీనివాసరావు,నక్క చందర్రావు,కొయ్య బంగారు బాబు, జగ్గంపూడి కృష్ణ,యాంఢ్ర బుల్లబ్బులు,దూళిపూడి ప్రభాకర్ రావు,దండు బోయిన త్రిమూర్తులు, సూర్య ప్రకాష్ లు పాల్గొని సహాయ సహకారాలు అందించారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది

## - రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్




**రామచంద్రపురం మండలం, విశ్వం వాయిస్ న్యూస్ :** వెల్ల గ్రామంలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటికి పరిష్కార మార్గాలు చూపుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం బుధవారం నిర్వహించడం జరుగుతుందన్నారు.రైతుల సమస్యల కు అన్ని శాఖల సమక్షంలో పరిష్కార మార్గాలు చూపుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడం పొలం పిలుస్తోంది కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయం పైపు మొగ్గు చూపాలని,పది ఎకరాలు ఉన్న రైతు ఒక ఎకరం అయినా ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో సాగు చేయాలని సూచించారు.ప్రకృతి వ్యవసాయంలో దిగుబడి తక్కువ వచ్చినా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు అధిక ధర లభిస్తుందని, వ్యవసాయ ఖర్చు కూడా తక్కువ ఉంటుందన్నారు. పంట పూర్తయిన తర్వాత వ్యవసాయ క్షేత్రాలను బీడు కింద వదిలేయకుండా నవధాన్యాలను చల్లడం ద్వారా భూమి సారవంతమై తదుపరి పంటకి దిగుబడి ఎక్కువ వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిఎల్ఎస్ యాప్ ను రైతుల కోసం తీసుకొచ్చిందని పంటల్లో వచ్చే పురుగులు తెగుళ్ల ఫోటోలు తీసి యాప్ ద్వారా అప్లోడ్ చేస్తే సంబంధిత పురుగు, తెగుళ్లకు సంబంధించి ఎటువంటి మందులు వాడాలో,పంట పొలాల్లో ఎటువంటి యాజమాన్య పద్ధతులు పాటించాలో శాస్త్రవేత్తలు చెబుతారని తెలిపారు.గతంలో ట్రాక్టర్లు గ్రూపులకు ఇచ్చేవారని వీటివల్ల ఇబ్బందులు తలెత్తేవని,ఈసారి సబ్సిడీ కింద వ్యక్తిగతంగా ట్రాక్టర్లు అందిస్తామన్నారు. రైతులకు 50 శాతం రాయితీతో బరకాలు అందిస్తామని పేర్కొన్నారు. త్వరలో ప్రారంభమవునున్న ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని,సరిపడా గోనె సంచులు తదితర సామాగ్రి అందుబాటులో ఉంచాలని.రైతులు ఏ రైస్ మిల్లుకు తమ ధాన్యాన్ని అమ్ముకోవాలో వారే నిర్ణయించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.రైతులకు నీటి సమస్యలు తలెత్తకుండా కాలువలు డ్రైనేజీ పూడికతీతలు తీయించాలన్నారు. సమీప పొలాలలోని తెగుళ్లను పరిశీలించి రైతులకు సూచనలు సలహాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. బుధవారం రామచంద్రపురం లైన్స్ క్లబ్ లో నియోజకవర్గస్థాయిలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని రైతులు తమ సమస్యలను మంత్రి అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కార మార్గాలు పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాయవరంలో అండర్

# 14,17 నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలు



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీ రామయ్య జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల రాయవరం నందు అండర్ 14 అండ్ 17 విభాగంలో నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి విప్పర్తి శాంతి సునీత,పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దేవిశెట్టి కోటేశ్వరరావు హాజరైనారు.ఈ ఆటల పోటీలు మండపేట నియోజకవర్గ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సిద్ధాంతం వీర్రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ ఆటల పోటీల్లో రాయవరం, కపిలేశ్వరపురం,మండపేట మండలాల నుంచి సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడల్ని మండలంలో నియోజకవర్గ పిడి అండ్ పిఈటి అసోసియేషన్ ప్రెసిడెంట్ కృష్ణారావు, సెక్రటరీ వేణు ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు పర్యవేక్షించడం జరిగింది.

## ద్రాక్షరామలో సత్య శోదక్ సమాజ్

# 152వ ఆవిర్భావ కార్యక్రమం




**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** ద్రాక్షారామ, మహాత్మ జ్యోతిబా పూలే స్థాపించిన సత్య శోధక్ సమాజ్ 152వ ఆవిర్భావ దినం సందర్భంగా బ్రాహ్మణీయ హిందుత్వ పాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడండి- బి.సిద్దు, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ద్రాక్షారామ స్థానిక మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే స్థాపించిన సత్య శోదక్ సమాజ్ 152వ ఆవిర్భావ దినం సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు నాయకులు పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ,అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు వెంటపల్లి భీమశంకరం,ద్రాక్షారామ జై భీమ్ నాయకులు వి. రామకృష్ణ,ఐఎఫ్టియు నాయకులు చింతా రాజారెడ్డి,పిడిఎస్యు నాయకులు కరిపోతుల నవీన్ కుమార్ తదితరులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధూ, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు వెంటపల్లి భీమశంకరం మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలోని విధంగా మన దేశంలో అమానవీయ, దుర్మార్గ కుల వ్యవస్థ ఏర్పడి మూడు వేల సంవత్సరాలకు పైగా కొనసాగుతూ ఉన్నదని, మనదేశంలో ప్రజలు వర్గం, జాతి,మతంతో పాటు సాంఘికంగా కులాల ప్రతిపాదికపై కూడా విభజించబడి ఉన్నారని, హిందూ మతం కుల వ్యవస్థకు పునాదిగా ఉన్నదని అయితే తర్వాత క్రమంలో క్రైస్తవ, మహమ్మదీయ,సిక్కు మతాల్లో కూడా కులాలు ఏర్పడ్డాయని,పుట్టిన బిడ్డ దగ్గర నుండి చనిపోయే వరకు కులం,మతం ప్రసక్తి సమాజంలో వస్తూనే ఉన్నదని,భారత సమాజం వర్ణ వ్యవస్థనుండి కులాలగా, ఉప కులాలగా చీలిపోయిందని.ఇది దేశంలోప్రజాస్వామ్యానికి,లౌకిక విలువలకు విఘాతం కలిగిస్తుందని అన్నారు. ఈ వర్ణ వ్యవస్థకు వ్యతిరేకంగా చార్వాకుల దగ్గర నుండి బుద్ధుడు, మహాత్మ జ్యోతిరావు, పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,పెరియర్, నారాయణ గురు వంటి మహనీయులు తమ జీవితాంతం కృషి చేశారు అన్నారు. మధ్యయుగాల కాలంలో కుల వ్యతిరేక ఉద్యమం భక్తి ఉద్యమం పేరుతో కొనసాగిందని, రామానుజుడు, రామనందుడు, తుకారం, బసవేశ్వరుడు,కబీరు, జ్ఞానేశ్వర,ఆంధ్రప్రదేశ్లో బ్రహ్మనాయుడు,వేమన, పోతులూరి వీరబ్రహ్మం వంటి వారు కులాలను, కుల వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకిస్తూ ప్రచారం నిర్వహించారు అన్నారు. తలలో నుండి బ్రాహ్మణులు,భుజాల నుండి క్షత్రియులు,తొడల నుండి వైశ్యులు పాదాల నుండి శూద్రులు పుట్టారని మనువు అశాస్త్రీయ వర్ణ విభజన చేశారని ధ్వంసం ఎత్తారు.శూద్రులకు మరియు నాలుగు వర్ణాలలోని స్త్రీలకు విద్యను నిరాకరించబడిందని, శూద్రులు వేదం వింటే చెవుల్లో సీసం పోయాలని, చదివితే నాలుకను, తాగితే వారి చేతులను నరికేవేయాలని, విజ్ఞానేశ్వరీయంలో రాశారు.మహాత్మ జ్యోతిరావు పూలే,సావిత్రి పూలేలు 1873 సెప్టెంబర్ 24న సత్య శోదక్ సమాజ్ స్థాపించి బలమైన కుల నిర్మూలన సంస్కరణాలు ప్రారంభించారు.నేడు దేశంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, రిజర్వేషన్లు రద్దు చేయడానికి కుట్ర చేస్తుంది. దేశంలో నేడు కుల జనగణన నిర్వహించి ఏ కులంలో ఎంతమంది పేదలు ఉన్నారు.వారి దగ్గర ఎంతెంత ఆదాయం ఉందో ప్రభుత్వాలు తెలియజేయాలని అన్నారు.ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని,ఎస్సీ, ఎస్టీ బీసీ వర్గాలకు రద్దుచేసిన సంక్షేమ పథకాలు తక్షణమే అమలు చేయాలని అన్నారు.ఈనెల 24వ తేదీ నుంచి 30 వరకు కుల నిర్మూలన చైతన్య సభలు,సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు ఎం. సాగర్,ఎల్. చందు,కే.శ్రీను,పి.ప్రవీణ్. జి.దీపక్,ధనుష్,సంపత్, సాయి చరణ్ ,కార్తీక్. తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని

# అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లాలో గృహ నిర్మాణాలకు సంబంధించి గ్రౌండింగ్ పనులు పూర్తి చేయడంతో పాటు స్లాబ్ లెవల్, స్లాబ్ వేసిను గృహాలను రానున్న అక్టోబర్ చివరి నాటికి వినియో గంలోకి తిసుకు రావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. హౌసింగ్, జిల్లా ప్రజా పరిషత్, డ్వామా, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, సమగ్ర శిక్ష, ఏపీఈ డబ్ల్యూఐడీసీ, డీఆర్డీఏ శాఖల అధికారులు, పిఠాపురం, గొల్లప్రోలు, యూ.కొత్తపల్లి మండలాల అధికారులతో మంగళవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సమీక్ష ని . జిల్లాలో గృహ నిర్మాణాల గ్రౌండింగ్ పనులు, 2014-19 కాలంలో ఎన్టీఆర్ గృహాల సర్వే, ఉపాధి హామీ పథకం పని దినాలు, క్లోరినేషన్ ప్రక్రియ, మధ్యాహ్నం భోజనం నాణ్యత తనీఖీ, సంక్షేమ, వసతి గురుకుల పాఠశాలలో ఆర్వో ప్లాంట్స్ ఏర్పాటు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ సమావేశంలో చర్చించి ప్రస్తుత పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. పునాది, బేస్మెంట్ లెవల్లో ఉన్న గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు.అదేవిధంగా 2014-19 మధ్యకాలంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణాలకు మధ్యలో బిల్లులు ఆగిపోయిన వాటికి సచివాలయం స్థాయిలో సర్వే నిర్వహించి, యాప్లో వివరాలను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్వీవి సత్యనారాయణ, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఈఈ వెంకట రమణ రాజు, డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, జేడ్పీ ఇన్చార్జి సీఈఓ పి.నారాయణ మూర్తి, పంచాయతీరాజ్ ఎస్ఈ మల్లిఖార్జున రావు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు, పిఠాపురం, గొల్లప్రోలు, యూ.కొత్తపల్లి మండలాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిజిపిని కలిసి మాల మహానాడు నాయకులు..

## - దళితుల పలు సమస్యలపై ఫిర్యాదు





**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావుని మంగళవారం కలిసి పలు దళిత సమస్యల పై మెమోరాండం సమర్పించిన పి.వి.రావు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పందు అశోక్ కుమార్ మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో దళితులపై దాడులు మరియు దళితుల మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రజా ప్రతినిధులు అలాగే కొన్ని సమూహాలు చేస్తున్న అనైతిక చర్యల పై కఠినంగా వ్యవహరించి దళితుల స్వేచ్ఛా జీవనానికి భరోసా కల్పించవలసిందిగా కోరడం జరిగింది.అలాగే ఇటీవల ఏలూరు పాడులో హేళన గా డా. బి. ఆర్. అంబెద్కర్ ఫ్లెక్సీ లాగేసి కులాల మధ్య చిచ్చుపెట్టిన ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణం రాజు ఇంకా వీడీయోలు రిలీజ్ చేస్తూ మతాలను రెచ్చగొడుతూ మాట్లాడుతున్నాడని, అలాగే ఏలూరు పాడులో ఉద్యమం చేస్తున్న కోనా జోషప్ మరియు కోనా రంజిత్ లను బెదిరిస్తున్నాడని అలాగే కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ రంగరాయ మెడికల్ కళాశాల డా.ఉమామహేశ్వరరావు ఘటనపై తదుపరి చర్యలు తీసుకోవాలని డీజీపీ ని కోరడం జరిగింది.ఈ సమావేశం లో రాష్ట్ర కార్యదర్శి నాతి శ్రీనివాసరావు, డా.బి.ఆర్.అంబెడ్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు జల్లి శ్రీనివాసరావు, కాకినాడ జిల్లా నాయకుడు మూలే మేఘరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు డ్రోన్ పిచికారిపై అవగాహన : మల్లికార్జునరావు




**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** రైతులకు ఎరువులు పురుగుమందులను డ్రోన్ ద్వారా పిచికారిపై అవగాహన కల్పించినట్లు ఏడిఏ మల్లికార్జునరావు తెలిపారు. మంగళవారం నరసాపురం గ్రామంలో వ్యవసాయ, ఉద్యానవన, అధికారుల సంయుక్తంగా పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మలిచేందుకు రైతులకు తక్కువ పెట్టుబడితో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఎక్కువ దిగుబడి సాధించడం తద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా జీవామృతం తయారు చేయడానికి వివరించారు. డ్రోన్ల ద్వారా ఎరువులు, పురుగుమందుల పిచికారిని ఏ విధంగా చేయాలో రైతులకు రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఉద్యానశాఖ అధికారిణి పి రిని మాట్లాడుతూ మామిడి కొబ్బరి పామాయిల్ తోటల్లో అంతర పంటలపై అవగాహన కల్పిస్తూ, వివిధ పంటలపై ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కె హరీష్, ఎంపిటిసి పీత శ్రీనుబాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి లడ్డుపై

# ఎందుకింత రాద్దాంతం

## ప్రొఫెసర్ కుసుమ శివశంకర్



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** తిరుపతి లడ్డుపై ఎందుకింత రాద్దాంతం చేస్తున్నారని ప్రముఖ సామాజికవేత్త, ప్రొఫెసర్ కుసుమ శివ శంకర్ అన్నారు. ఈ సందర్భంగా శివ శంకర్ మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ఇక ఏ సమస్యలులేవా శ్రీవారి లడ్డూ కల్తీ నే ప్రధాన ఇష్యూ నా దీనిని ఒక జాతీయ సమస్యగా ఎందుకు చేస్తున్నారు అని శివశంకర్ పత్రికా ప్రకటనలో తెలిపారు . ఒకవేళ నిజంగా కల్తీ జరిగింది అనుకుందాం. దానివల్ల ఎవరి కి ఏవిధంగా నష్టం జరిగింది? రాష్ట్రానికి అన్యాయం జరిగిందా? లేదా లడ్డూ కల్తీ వల్ల రాష్ట్రానికి గాని దేశానికి గాని ఏదైనా విపత్తు ముంచుకొస్తుందా? ఆ శ్రీవారికి అన్యాయం జరిగిందా లేక భక్తుల హక్కులకు భంగం వాటిల్లిందా? లడ్డూ కల్తీ కి ముందు తరువాత పరిస్థితులు ఒకే విధంగా ఉన్నాయి కదా కల్తీ జరగడం వల్ల ప్రకృతి విపత్తులు ఏమైనా ఏర్పడుతున్నాయా... అని శివశంకర్ ఆ ప్రకటనలో తెలిపారు. మీకు ప్రజలు అధికారం ఇచ్చింది ఎందుకు. నా మతం, సనాతన ధర్మం, ప్రసాదాల కల్తీలు, దేవుళ్ళ రక్షణ,ఆలయాల సంప్రోక్షణ, ప్రాయచిత్త దీక్షలు ఇవేనా ఒక పార్టీ అధినేతగా,రాష్ట్ర డిప్యూటీ సీఎం గా ఇవేనా ఈయన ప్రధమ ప్రాధాన్యాతలు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి గురించి కనీస ఆలోచన చేయకుండా కాషాయ వస్త్రాలు ధరించి మఠాధిపతి లా సనాతన ధర్మం కోసం ఏమైనా చేస్తా ఎవరు అడ్డుకుంటారో చూస్తా, అవసరం అయితే ప్రాణ త్యాగం చేస్తా అంటూ చేస్తూన్న ప్రకటనలు అత్యంత బాధ్యతారాహిత్యం మాత్రమే కాదు దేశ సెక్యూలర్ స్ఫూర్తికి తీవ్ర విఘాతం కలిగించేది. రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబెద్కర్ చిత్రపటాన్ని అత్యంత అవమానకర రీతిలో వారి కూటమి ఎమ్మెల్యే తొలగిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నోరు మెదపడం లేదని అన్నారు.

